



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY






సంపుటి 10 | సంచిక 229 | కర్నూలు | బుధవారం సెప్టెంబర్ 17 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# రెండు నెలల్లో ఆన్‌లైన్‌లో వంద శాతం ఫైళ్లు

ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తెస్తాం
రెవెన్యూ శాఖ పనితీరు పెరగాల్సిందే
రెవెన్యూలో త్వరితగతిన టెక్నాలజీ ఇంటిగ్రేషన్ పూర్తి
జనవరి నుంచి ఉధృతంగా స్వచ్ఛాంధ్రప్రదేశ్
చేతివృత్తులు, కులవృత్తులకు ఇతోధిక ప్రోత్సాహం
రెండోరోజు కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు






అమరావతి,సెప్టెంబర్16 రెండు నెలల్లో వంద శాతం ఫైళ్ల ఆన్‌లైన్‌లో ఉండాల్సిందేనని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మ్యానిపులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తెస్తామన్నారు. :డేటా లేక్, ఆర్టీజీఎస్ లెన్స్, అవేర్ 2.0 అంశాలపై రెండోరోజు కలెక్టర్ల సదస్సులో చంద్రబాబు సమీక్షించారు. ఎన్నిసార్లు చెబుతున్నా రెవెన్యూశాఖ సంతృప్త స్థాయిలో సేవలు అందించట్లేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ- ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తామన్నారు. నెక్స్ట్ జెన్ టెక్నాలజీ వైపు మనం ముందడుగు వేయాలని ఈ సందర్భంగా కలెక్టర్లకు చంద్రబాబు సూచించారు. ఆర్టీజీ జిల్లా కేంద్రాలు అక్టోబర్ చివరి నాటికి సిద్ధమవుతాయని చెప్పారు. ఇకపోతే రాష్ట్రంలో జనవరి నుంచి వ్యర్థం అనేది ఎక్కడా కనిపించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్వచ్ఛభారత్ కోసం ఏ జిల్లాలో పైలట్ ప్రాజెక్ట చేపట్టినా..అది రాష్ట్రమంతా వర్తింపజేయాలని సూచించారు. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్రప్రదేశ్‌ను ఉద్యమంగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్ల నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించారు. కలెక్టర్ల సదస్సులో స్వచ్ఛాంధ్ర, అటవీ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఓ కార్యక్రమాన్ని రూపొందించాలని కోరారు. వెదురు ఉత్పత్తులు చేసేవారికి వెదురును సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. చేతివృత్తులు, కులవృత్తులు దెబ్బతినకుండా కాపాడాలన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా పైపులైన్లు పెట్టేలా ఎస్ఓపీ చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయతీలను తీర్చిదిద్దాలని ఆదేశించారు. స్వచ్ఛత అంటే.. శుభ్రత ఒక్కటే కాదు, ప్రజల ఆలోచన కూడా మారాలన్నారు. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 తేదీ వరకు స్వచ్ఛతాహీ సేవ చేపట్టాలని తెలిపారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీలు జరగాలన్నారు. ఐదు జోన్లలో ఐదు సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు- చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు ఉన్నా.. డ్రెయిన్లు సరిగ్గా లేవని మేజిక్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు.. రెవెన్యూలో టెక్నాలజీ ఇంటిగ్రేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ, భూములు, ఆదాయార్జన శాఖలపై కలెక్టర్ల సదస్సులో చర్చించారు. సింహాచల భూముల పంచ గ్రామాల సమస్యను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులు పెద్దమొత్తంలో పరిష్కారం అవుతాయని తెలిపారు పోలీసు, రెవెన్యూ విభాగానికి వచ్చిన ఫిర్యాదులో 70 శాతం మేర ఉన్నాయని గుర్తుచేశారు. ఆర్ఓఆర్‌కు సంబంధించిన ఫిర్యాదులే ఎక్కువగా ఉన్నాయని వివరించారు. గత పాలకుల తప్పులతో ఈ స్థాయిలో ఏపీలో రెవెన్యూ, భూ వివాదాల ఫిర్యాదులు వచ్చాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## కళలను పరిరక్షించేలా విజయవాడ ఉత్సవ్

మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



విజయవాడ,సెప్టెంబర్16 : అంతరించిపోతున్న కళలను పరిరక్షించుకుంటూ 'విజయవాడ ఉత్సవ్' నిర్వహిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. 11 రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు. నగరంలోని ఓ హోటల్‌లో ఉత్సవాల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. దీనికి ఉమ్మడి కృష్ణా జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కూటమి నాయకులు హాజరయ్యారు. ఈ వేడుకలు విజయవంతం చేయడంపై నేతలు చర్చించారు. దసరా అంటే ప్రజలకు విజయవాడ వెళ్లాలనిపించేలా.. దేశం మొత్తం ఇటు వైపు చూసేలా ఈ వేడుకలు నిర్వహిస్తాం. నగరాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు ఈ ఉత్సవాలు దోహదపడతాయి. ఈ ఏడాది మొదలు పెట్టిన చిన్న ప్రయత్నం ప్రపంచానికి విస్తరించేలా చేస్తాం. మైసూర్ తరహాలో విజయవాడ ఫెస్ట్ నిర్వహిస్తాం. ఈ జిల్లాకు ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్న సమయంలో నాకు భాగస్వామ్యం కల్పించడం సంతోషంగా ఉందని సత్యకుమార్ అన్నారు.

## నేడు విశాఖలో సిఎం చంద్రబాబు పర్యటన

ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

విశాఖపట్టణం,సెప్టెంబర్16 ఒకరోజు పర్యటన నిమిత్తం ఈ నెల 17న బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖకు రానున్నారు. ఉదయం 10 గంటలకు గుంటూరు జిల్లా, తాడేపల్లి నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో బయలుదేరి 11-15 గంటలకు బీచ్ రోడ్డులో గల కోస్టల్ బ్యాటరీ హెలిపాడ్ కు చేరుకుంటారు. అక్కడినుండి ఉదయం 11-25 గంటలకు ఆర్కే బీచ్ రోడ్డులో గల ఏ యు సాగరిక ఫంక్షన్ హాల్ చేరుకుని, ఉమన్ అండ్ చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి



పాల్గొంటారు. అనంతరం 12 గంటల నుండి ఏ యూ కన్వెన్షన్ సెంటర్ లో ప్రధానమంత్రి వర్చువల్ గా ప్రారంభించే స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. సాయంత్రం 3 గంటలకు హోటల్ రాడిసన్ బ్లూ లో జరిగే గ్లోబల్ క్యాపబిలిటీ- సెంటర్ బిజినెస్ సమ్మెట్ లో పాల్గంటారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు బయలుదేరి 5 గంటల 20 నిముషాలకు కోస్టల్ బ్యాటరీ హెలిపాడ్ కు చేరుకుని గుంటూరు జిల్లా, తాడేపల్లి బయలుదేరి వెళతారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చీ, జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఇతర జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు కలిసి మంగళవారం పర్యటించి బందోబస్తు, ఇతర ఏర్పాట్లపై ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించి అధికారులకు సూచనలు చేశారు.

## నేడు ప్రధాని మోడీ జన్మదినం

ప్రత్యేక చిత్రాన్ని రూపొందించిన బీహార్ బిజెపి



పాట్నా,సెప్టెంబర్16 ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 17న తన 75వ పుట్టినరోజు జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ప్రత్యేకంగా సేవా పక్వాడ పేరుతో దేశవ్యాప్తంగా 17వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకూ సేవాకార్యక్రమాలు నిర్వహించనుంది. బిహార్ బీజేపీ యూనిట్ మోదీ పుట్టినరోజును మరింత ప్రత్యేకంగా జరుపుకోనుంది. ప్రధానమంత్రి బాల్యం నేపథ్యంలో రూపొందిన చిత్రాన్ని రాష్ట్రంలోని 243 అసెంబ్లీ నియోజవర్గాల్లో బుధవారంనాడు ప్రదర్శించనుంది. దీనితో పాటు- రెండువారాల సేవాపక్వాడ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాలు, క్లీన్లీనెస్ డ్రైవ్, పీఎం మోదీ సాధించిన విజయాలపై ఎగ్జిబిషన్, చర్చాగోష్టులు నిర్వహించనుంది.

## జగన్‌కి సానుభూతి నటన తప్ప రైతులపై చిత్తశుద్ధి లేదు: అచ్చెన్నాయుడు

అమరావతి,సెప్టెంబరు16: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై మంత్రి అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతుల పట్ల జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. రైతాంగం అభివృద్ధిపై చిత్తశుద్ధిలేని జగన్ అబద్ధపు సానుభూతి నటన కనపరుస్తున్నారని మండిపడ్డారు. ఇవాళ(మంగళవారం) అమరావతి వేదికగా మీడియాతో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. జగన్ పాలనలో రైతులు కంటతడి పెట్టారని విమర్శించారు. జగన్‌కు పంట మద్దతు ధర విధానం తెలుసా అని ప్రశ్నించారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదని, క్షేత్రస్థాయిలో ఫలితాలు చూపించాలని సవాల్ విసిరారు. ఉల్లి, టమాటా రైతుల దీనస్థితి అంటూ జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. రైతుల కష్టాలను నిజంగా పట్టించుకునే హృదయం జగన్‌కి ఉంటే.. తన పాలనలో రైతులను ఎందుకు దోపిడీకి గురి చేశారని



ప్రశ్నించారు మంత్రి అచ్చెన్నాయుడు.రైతుల పట్ల కనీసం చిత్తశుద్ధి లేని జగన్ ఇప్పుడొచ్చి అబద్ధపు సానుభూతి నటన కనపరుస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉల్లి, టమాటా రైతుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధర చెల్లించిందని గుర్తు చేశారు. మద్దతు ధరలు, కనీస అర్హత జగన్‌కు లేదని ఫైర్ అయ్యారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదని.. క్షేత్ర స్థాయిలో ఫలితాలు చూపించడమేనని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## విద్యార్థులకు పండగే పండుగ..

దసరా సెలవులు ప్రకటించిన ప్రభుత్వం



తెలుగు రాష్ట్రాల ప్రజలకు దసరా అతి పెద్ద పండగ. ఈ పండుగ ఎప్పుడెప్పుడు వస్తుందా? ఎప్పుడెప్పుడు సెలవులు ఇస్తారా అని స్కూల్ విద్యార్థులు ఎంతగానో ఎదురుచూస్తుంటారు. వారే కాదు ఉద్యోగులు సైతం చాలా వెయిట్ చేస్తుంటారు.ఈ క్రమంలో వారికి ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పాఠశాలలకు దసరా సెలవులపై అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ఈ నెల 24 నుంచి వచ్చే నెల అక్టోబర్ 2 వరకు దసరా సెలవులను ప్రకటించింది. మొత్తం 9 రోజుల పాటు స్కూల్ విద్యార్థులకు దసరా సెలవులు ఇచ్చారు.ఇటు తెలంగాణలోనూ ఈ నెల 21 నుంచి అక్టోబరు 3 వరకు దసరా సెలవులు ప్రకటించారు. అధికారికంగా మొత్తం 13 రోజులపాటు పండగ సెలవులిచ్చారు. తిరిగి ప్రారంభం కానున్నాయి. పెద్ద మొత్తంలో సెలవులు ఉండటంతో హాస్టల్స్‌లో ఉండే విద్యార్థులు తమ సొంతూళ్లకు వెళ్లి హ్యాపీగా పండుగను ఎంజాయ్ చేస్తారు.

## రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి ఆలయాల నిర్మాణం

23న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ
బ్రహ్మోత్సవాల్లో సిఫార్సు లేఖల దర్శనాలు రద్దు
24 చంద్రబాబు దంపతులు శ్రీవారికి పట్టువస్త్రాల సమర్పణ
ఇస్రో సహకారంతో భక్తుల సంఖ్యను గణనకు నిర్ణయం
టిటిడి పాలకమండలి పలు కీలక నిర్ణయాలు

తిరుమల,సెప్టెంబర్16 : రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి ఆలయాలను నిర్మించాలని తితిదే ధర్మకర్తల మండలిలో నిర్ణయించారు. ఒక్కో అసెంబ్లీ స్థానంలో 6 ఆలయాల వరకు నిర్మిస్తామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ధర్మకర్తల మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. మతమార్పిడుల కట్టడికి శ్రీవాణి ట్రస్టు నిధులతో ఆలయాలు నిర్మిస్తామన్నారు. ప్రధానంగా శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించినట్లు- తెలిపిన ఆయన.. తొలిసారిగా బ్రహ్మోత్స వాలను ఇస్రో పరిశీలిం చబోతున్నట్లు- చెప్పారు. ఈనెల 23న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది. 24 నుంచి అక్టోబరు 2 వరకు బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు- చేస్తున్నాం.

## జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు రూ.8 వేల కోట్ల ప్రయోజనం

ఏ వస్తువుకు ఎంత పన్ను తగ్గిందన్న అంశాలపై ప్రకటన
జీఎస్టీ పన్నుల తగ్గింపుపై నెల రోజుల పాటు అవగాహన

అమరావతి,సెప్టెంబర్16 : జీఎస్టీ 2.0 సంస్కరణలతో రాష్ట్ర ప్రజలకు రూ.8 వేల కోట్ల మేర ప్రయోజనం ప్రతీ ఏడాది కలుగుతుందని సిఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పన్నుల తగ్గింపుపై ఈ నెల 19వ తేదీన నోటిఫికేషన్లను జారీ చేసేలా కార్యాచరణ రూపొందించామని తెలిపారు.రెండోరోజు కలెక్టర్ల సదస్సులో ఈ మేరకు వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా జిఎస్టీ తగ్గింపులు, అమలుపై కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. గ్రామస్థాయి వరకూ ఏ వస్తువుకు ఎంత పన్ను తగ్గిందన్న అంశాలను ప్రజలకు తెలిసేలా ఓ ప్రకటన జారీ చేస్తామని వివరించారు. జీవిత భీమా, ఆరోగ్య భీమాపై ఇప్పుడు జీఎస్టీ లేదని స్పష్టం చేశారు. యూనివర్సల్ హెల్త్ కార్డుపై ఏ మేరకు ప్రయోజనం కలుగుతుందో అంచనా వేయాలని సూచించారు. జీఎస్టీ పన్నుల తగ్గింపు ప్రయోజనాలపై నెల రోజుల పాటు- అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. సెప్టెంబరు 22వ తేదీ నుంచి అక్టోబరు 22వ తేదీ వరకూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొనేలా కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. జిల్లాల నుంచి జీఎస్టీ, పన్ను ఆదాయాలు ఎలా ఉన్నాయన్న విషయంపై కూడా పర్యవేక్షణ చేయాలని సూచించారు. మైనింగ్ ఆదాయంలో ఏ జిల్లాలు వెనుకంజలో ఉన్నాయో అంచనా వేస్తామని చెప్పుకొచ్చారు. జిల్లాల వారీగా మైనింగ్ ఆదాయం పెరగాలని మార్గనిర్దేశర చేశారు. ఉచిత ఇసుక విధానంలో ప్రజల్లో సంతృప్తి స్థాయి రావాలని పేర్కొన్నారు. రూ.1000 కోట్ల రెవెన్యూను ప్రభుత్వం కోల్పోయి ప్రజలకు ఉచిత ఇసుక అందిస్తోందని వెల్లడించారు. ఇలాంటి అంశాల్లో ప్రజలు సంతృప్తి చెందేలా అధికారుల పనితీరు ఉండాలని . సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సేవలకు రేటింగ్స్ ఇస్తామని తెలిపారు.

# సంపాదకీయం

## మణిపూర్ లో మార్పు సాధ్యమేనా

మణిపూర్‌లో కుకీ, మైతీ తెగల మధ్య రెండేళ్లుగా సాగుతున్న ఘర్షణ నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. రెండు తెగల మధ్య ఘర్షణ కారణంగా అల్లర్లు చెలరేగిన తర్వాత మోదీ మణిపూర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో మణిపూర్‌లో తిరిగి శాంతిని నెలకొల్పేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని మోదీ చెప్పడం ముదావహం. అల్లర్లలో అట్టుడికిన మణిపూర్‌లో రెండేళ్ల తరువాత పర్యటిస్తున్న ప్రధాని మోదీకి తమ గోడును వెళ్లబోసుకున్నారు స్థానికులు. అల్లర్ల కారణంగా సర్వం కోల్పోయామని ప్రధానికి వెల్లడించారు బాధితులు. స్కూళ్లు మూతపడడంతో విద్యకు దూరమయ్యామని చిన్నారులు ప్రధాని మోదీ ముందు కంటతడి పెట్టారు. చిన్నారుల బాధను చూసి మోదీ చలించిపోయారు.. మణిపూర్ ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని , మోదీ మీకు అండగా ఉంటాడని వాళ్లను భరోసా ఇచ్చారు. శాంతి తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. మణిపూర్ ప్రజలకు కేంద్రం అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు మోదీ. కుకీలు ఎక్కువగా ఉండే చురాచంద్‌పూర్, అలాగే మైతీలు ఎక్కువగా ఉండే ఇంఫాల్‌లో నిర్వహించిన బహిరంగ సభల్లో మాట్లాడారు. తొలుత చురాచంద్‌పూర్‌లో 7,300 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, తర్వాత ఇంఫాల్‌లో 1,200 కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించారు. ఇంఫాల్, చురాచంద్‌పూర్ సభలు పరిశీలించి చూస్తే.. మ ణిపూర్‌లో శాంతి చేకూరాలన్న మాటలు మోదీ నోట వినిపించాయి. నిత్యం ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపూర్‌ను మళ్లీ శాంతికి, అభివృద్ధికి చిహ్నంగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మోదీ స్పష్టం చే శారు. రాష్ట్రంలో జరిగిన హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారిని ఆదుకుంటామని ప్రధాని సభా వేదికగా ప్రకటించారు. రూ. 7వేల కొత్త ఇండ్లను కట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక సాయం అందిస్తున్నట్టు పే ర్కొన్నారు. అంతేకాదు కేంద్రం ఇటీవలే రూ. 3 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీకి ఆమోదం తెలిపిందని.. ఇందులో నిరాశ్రయుల కోసమే ప్రత్యేకంగా 500 కోట్లు కేటాయించామని తెలిపారు. మొత్తంగా చూసుకుంటే మణిపూర్ బాధితులను ఆదుకునేందుకు, శాంతిని నెలకొల్పేందుకు, అభివృద్ధి ప నులు సక్రమంగా జరిగేందుకు కేంద్రం అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వానికి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తుందని భరోసానివ్వడం కొత్త ఆశలను చిగురించేలా చేస్తోంది. అయితే మోదీ పర్యటనకు ముందే మణిపూర్‌లో ప్రాదేశిక సమగ్రతకు భంగం వాటిల్లకుండా శాశ్వత శాంతి, స్థిరత్వాన్ని తీసుకురావడానికి చర్చల పరిష్కారం అవసరమని కుకీ తిరుగుబాటు గ్రూపులు, కేంద్ర ప్రభుత్వం భావించాయి. సెప్టెంబర్ 4న ఢిల్లీలో జరిగిన త్రైపాక్షిక సమీక్షా సమావేశంలో మణిపూర్‌లోని కీలకమైన జా తీయ రహదారి తిరిగి తెరిచేందుకు కుకీలు అంగీకరించారు. రాష్ట్రానికి జీవనాధారామైన ఈ జాతీయ రహదారిని ప్రయాణికులు, సరుకు రవాణా కోసం తెరిచేందుకు కుకీ, జో తెగలు నిర్ణయం తీసుకున్నాయి. మ ణిపూర్‌లోని రెండు డజన్లకు పైగా ఉన్న కుకీ, జో, హ్మార్ తిరుగుబాటు గ్రూపులకు చెందిన రెండు సంయుక్త సంస్థలతో వివాదాస్పదమైన సస్పెన్షన్ ఆఫ్ ఆపరేషన్స్ (ఎస్‌ఎస్‌వో) ఒప్పందాన్ని పునరుద్ధరించడం మ ణిపూర్‌లో శాంతికి ఊతం కల్పించినట్లయిందిరెండేళ్ల క్రితం మైతీలను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న రాష్ట్ర హైకోర్టు ప్రతిపాదనను కుకీలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య చెలరేగిన ఘర్షణలు హింసాత్మకంగా మారాయి. ఈ అల్లర్లలో ఇప్పటివరకు 260 మందికి పైగా మరణించగా.. 40 వేల మంది కుకీలు, 20 వేల మంది మైతీలు నిరాశ్రయులయ్యారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి రాష్ట్రపతి పాలనలో మగ్గుతున్న మణిపూర్‌లో రెండేళ్ల తర్వాత మోదీ పర్యటించడాన్ని విపక్షాలు తీవ్రంగా తప్పుబట్టాయి. సందేశాలు మాత్రమే గాయాలను మాన్పలేవు. వేళ్లూనుకొని ఉన్న వైరాలు ఒక చిన్న నిప్పురవ్వతో మారణకాండకు దారితీస్తున్న తరుణంలో, వైషమ్యాలను, అపనమ్మకాలను నిర్మూలించడానికి ఒక నిరంతర సానుకూల చర్యలు అవశ్యం. మొన్నటిదాకా ఒకరినొకరు చంపుకున్న వారంతా ఇకపై ఒక్కటి కావాలన్న ఆకాంక్ష మంచిదే కానీ, అందుకు బాటలు వేయాల్సిన బాధ్యత పాలకులదే. 29 నెలల నిరంతర అగ్గికి ప్రజలే కారణమన్నట్టుగా, మార్పు వారిలోనే రావాలన్నట్టుగా వ్యాఖ్యలు చేయడం వల్ల ప్రయోజనం ఉండదు. ఇక్కడ అగ్గిరేగింది అభివృద్ధికోసం కాదు. అప్పటికే కుకీజోలకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ పలు కక్షపూరితమై నిర్ణయాలు చేయడం, మితీలకు ఎస్టీ రిజర్వేషన్ ఇచ్చే ప్రతిపాదనకు రాష్ట్ర హైకోర్టు సానుకూలంగా స్పందించడం కుకీల ఆగ్రహానికి కారణం. వారు నిరసన చేపడితే, మితీలు దాడులు చేసి పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చేశారు. హింస దురదృష్టకరమని ప్రధాని అనడం బాగుంది కానీ, అది దురుద్దేశపూరితమైనదని ఆయనకు తెలియకపోదు. భావితరాలకు ద్రోహం చేసింది ప్రజలు కాదు, తమవారేననీ ఆయనకు తెలుసు. నిప్పంటుకున్న క్షణం నుంచి మితీ బీరేన్ దానిని ఆర్పడానికి ప్రయత్నించకపోగా, తన చర్యలు, చేష్టలతో మరింత ఎగదోశాడనడానికి సుప్రీంకోర్టుకు చేరిన ఆడియో టేపులే నిదర్శనం. చివరకు తీవ్రవాద గ్రూపులు సైతం తమను తాము ప్రజారక్షకులుగా అభివర్ణించుకుంటూ రంగంలోకి దిగి, ఎదుటి తెగవారిని ఊచకోతకోసే పరిస్థితులు దాపురించాయి. పోలీసుల ఆయుధాలు విద్రోహుల చేతుల్లోకి పోయాయి. మితీ బీరేన్‌ను తప్పించనంతవరకూ శాంతిసాధ్యం కాదని తెలిసికూడా ఢిల్లీపెద్దలు ఆయనను అడ్డగోలుగా సమర్థించారు, పాపంలో తామూ భాగస్వాములైనారు. సర్కారు ఇక కూలిపోకతప్పదన్న ఆఖరుక్షణంలో మాత్రమే బీరేన్‌ను తప్పించి, రాష్ట్రపతిపాలన ద్వారా రాష్ట్రం చేజారిపోకుండా చూసుకున్నారు. అడపాదడపా అగ్గిరేగుతున్నప్పటికీ, మొత్తంగా ఇప్పుడు పరిస్థితులు కాస్తంత గాడినపడిన మాట నిజం.

# హిందుత్వమంటే ఆత్మ విజ్ఞాన మార్గం

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**

**ఘనంగా ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు**





నందికొట్కూరు, సెప్టెంబర్ 16 ( శ్రీచక్ర): హిందుత్వమంటే ఆత్మ విజ్ఞాన మార్గమని, శాశ్వతమైన ఆనందాన్ని కలిగించేది ఆత్మవిజ్ఞాన మార్గమేనని, భారతదేశానికి శాశ్వతమైన కీర్తి తెచ్చిపెట్టినది ఇదియేనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలోని శ్రీ సాయిబాబా మందిరంనందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల ప్రారంభ సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం జి. బలరామాచార్య చేసిన ధార్మిక ప్రవచనం భక్తులను ఎంతగానో అలరించినది. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ ధార్మిక సంఘం అధ్యక్షులు ఈపూరి ఓంకారమయ్య, కార్యదర్శి మాకా రాజశేఖర్, కోశాధికారి చింతా వెంకట శేషయ్య, అర్చకులు ఎం. నరసింహయ్య, శేషుస్వామి, తితిదే ధర్మ ప్రచారమండలి సభ్యులు ఎ. శివశంకర రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పత్తి రైతులకి అని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నాం

**రైతులు పంట ఉత్పత్తిని పెంపొందించుకోవడంతో పాటు, సురక్షితమైన వ్యవసాయ పద్ధతులను పాటించాలి:జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య**



కర్నూలు, సెప్టెంబర్ 16 (శ్రీచక్ర): పత్తి రైతులకి అని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నామని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య తెలిపారు. మంగళవారం కోడుమూరు మండలం శ్రీ వాసవి కళ్యాణ పరమేశ్వరి మండపంలో పత్తి రైతులు, మందులు పిచికారి చేసే వారు, పత్తి ఏరేవారి కోసం ప్రత్యేక శిక్షణ, సబ్సిడీ పై పరికరాలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మరి సంస్థల వారు పత్తి రైతులకి ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. పీపీఈ కిట్లు, ఏప్రాన్, పత్తిని నిల్వ చేసుకునేందుకు బ్యాగ్ లు సంబంధిత వాటిని మరి సంస్థ వారు అందించడం అభినందించాల్సిన విషయం అన్నారు.. అదే విధంగా రైతులను లెర్నింగ్ గ్రూప్ ల కింద ఏర్పాటు చేసి వారికి ఎప్పటికపుడు శిక్షణ తరగతులను నిర్వహించి పత్తి రైతులకి అని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. క్రిమిసంహారక మందులు అవసరం మించి ఎక్కువ మోతాదులో వినియోగిస్తున్నారని, ఎంత మోతాదులో మందులు వాడాలి అని రైతులకు అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పత్తి రైతులకి తెలియజేసిన సూచనలు అన్ని కూడా రైతులు అవలంబించే విధంగా వ్యవసాయ అధికారులు మానిటర్ చేయాలని జాయింట్ కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. పత్తి రైతులు మరియు కార్మికులు తప్పనిసరిగా ఈ రక్షణా పరికరాలను వినియోగించుకోవాలని, తద్వారా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని జాయింట్ కలెక్టర్ రైతులకు సూచించారు. రైతులు పంట ఉత్పత్తిని పెంపొందించుకోవడంతో పాటు, సురక్షితమైన వ్యవసాయ పద్ధతులను పాటించాలని కోరారు.. రైతులకు, పురుగు మందులు వేసే వాళ్ళకి, కూలీలకు పి.పి.ఈ కిట్స్, టోపీ, షర్టు, ఏప్రాన్, పికింగ్ బ్యాగులు వంటి రక్షణ వస్తువులను పంపిణి చేసారు. తొలుత కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలోని బెటర్ కాటన్ ప్రాజెక్ట్ లో భాగంగా వెంకన్న అనే రైతు పొలంను జాయింట్ కలెక్టర్ సందర్శించి గ్రామ రైతులతో మాట్లాడారు. పొలంలో సాగు చేస్తున్న అంతరపంట, సరిహద్దు పంటగా ఉన్న సజ్జను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు... పురుగుల ఉధృతి తెలుసుకోవడం కోసం ఏర్పాటు చేసిన లింగాకర్షక బుట్టలు, జిగురు అట్టలు, పంట పరిస్థితి, కాయల లక్షణాలు, పత్తి పింజ నాణ్యత మొదలైన అంశాలను జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. అలాగే, రైతులతో దిగుబడి స్థితి పై వివరంగా చర్చించారు. రైతులు మాట్లాడుతూ సుస్థిర పద్ధతులు వాడడం వాళ్ళ పురుగుమందుల వాడకం తగ్గించాము అని పెట్టుబడి తగ్గింది అని జాయింట్ కలెక్టర్ కి తెలిపారు. కార్యక్రమంలో నాబార్డ్ డిడిఎం సుబ్బారెడ్డి, ఎల్డిఎం రామచంద్ర రావు, వ్యవసాయ అధికారి వరలక్ష్మి, కేవీకే ? బణవాసి ప్రముఖ సమన్వయకర్త డా. కె. రాఘవేంద్ర చౌదరి, మారి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మురళి రామిశెట్టి తదితరులు పాల్గొన్నారు

# తూతూ మంత్రంగా..... సర్వసభ్య సమావేశం

**ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీపీ, ప్రత్యేక అధికారి**

**నలుగురి అధికారులకు షోకాజు నోటీసులు జారీ**







పెద్దకడబూరు, సెప్టెంబర్ 16, ( శ్రీ చక్ర ): మండల కేంద్రమైన పెద్దకడబూరు ఎంపీడీవో కార్యాలయం నందు మంగళవారం నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశం తూ తూ మంత్రంగా జరిగింది. ఈ సమావేశానికి పూర్తిస్థాయి అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గాని హాజరవ్వకపోవడం గమనార్హం. సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు గాని, సంబంధిత అధికారులు గాని సమావేశం మధ్యలో వెళ్లిపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులు కూడా పూర్తిస్థాయి సమగ్ర నివేదికతో రాకపోవడం గమనార్హం. మండలంలో వివిధ గ్రామాలలో నెలకొన్న అపరిశుభ్రతపై అధికారులు, సర్పంచులు ఉన్నప్పటికీ ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదని వారు వాపోయారు. బాధ్యతగా వ్యవహరించాల్సిన సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజలకు ఏమి సమాధానం చెబుతారని ఎంపీపీ శ్రీవిద్య, ప్రత్యేక అధికారి నాగరాజు రావు ప్రశ్నించారు. అదేవిధంగా సమావేశానికి హాజరుకాని తహసిల్దార్, హౌసింగ్ ఏ.ఈ, ఆర్డబ్ల్యూఎస్ ఏ. ఈ, విద్యుత్ శాఖ ఏఈలకు షోకాజు నోటీసులు జారీ చేయాలని ఎంపీపీ, ప్రత్యేక అధికారి సంబంధిత ఎంపీడీవో జయరాముడికి ఆదేశించారు. ఇదివరకే మండల మేజిస్ట్రేట్ అయినటువంటి తహసిల్దార్ తో పాటు మిగిలిన ముగ్గురు అధికారులు కూడా రెండు సర్వసభ్య సమావేశాలకు హాజరు కాలేదని,రాబోయే సర్వసభ్య సమావేశానికి హాజరు కాకపోతే బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్న ఈ అధికారులపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ఇదివరకు మండలంలో చేపట్టిన అభివృద్ధిని,చేపట్టబోయే అభివృద్ధి పనులను గూర్చి వివరించారు. అలాగే ఇటీవలే నూతనంగా మండల కేంద్రమైన పెద్దకడబూరు సహకార సొసైటీ చైర్మన్ గా ఎన్నికైన మీసేవ ఆంజనేయులను, చిన్న తుంబలం సహకార సొసైటీ చైర్మన్గా ఎన్నికైన నరసప్పను ప్రోటోకాల్ ప్రకారం స్టేజ్ పై కూర్చోబెట్టడం గౌరవప్రదమైన చర్య అని, ఇలా కాకుండా పదవిలో ఉన్న వ్యక్తులను పక్కన కూర్చోబెట్టడం సమాజానికే సిగ్గుచేటని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఏదేమైనా మండలంలో ఉన్న ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు ప్రతి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, ఎంపీటీసీ నరవ శశిరేఖ, వైస్ ఎంపీపీ ముత్తమ్మ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా జైలు మరియు మహిళా జైల్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



కర్నూల్ లీగల్, సెప్టెంబర్ 16 (శ్రీ చక్ర): జిల్లా జైలు మరియు మహిళా జైల్లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్థి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేసి ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్ గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్, ఒక పారా లీగల్ వాలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు. ఖైధిలకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్ళు వయస్సు పై బడిన ఖైధిలకు, అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం , బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఖైధిల కు అందించే ఆహారాన్ని, రేషన్ను వారి ఆరోగ్యం గురించి తీసుకుం టున్న చర్యలను పరిశీలించారు. ఖైధిలను కోర్ట్ వాయిదాలకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి జైలు అధికారులు, లీగల్ ఎయిడ్ న్యాయవాదులు శివరాం, సులోచన, ఖైదీలు పాల్గొన్నారు.

## శ్రీ మఠం హుండీ ఆదాయం రూ. 3.50 కోట్లు



మంత్రాలయం , సెప్టెంబర్ 16,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి ఆగస్టు , సెప్టెంబర్ నెలలు (27రోజుల) హుండీ రూ. 3,50,17,143 కోట్ల ఆదాయం వచ్చినట్లు మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు మంగళవారం వెల్లడించారు. 138 గ్రాముల బంగారం , 950 గ్రాముల వెండిని భక్తులు హుండీలో సమర్పించినట్లు వారు తెలిపారు.

## అబ్జర్వేషన్ బాయ్స్ హోమ్ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి



కర్నూల్ లీగల్, సెప్టెంబర్ 16 (శ్రీచక్ర): కర్నూలులోని అబ్జర్వేషన్ బాయ్స్ హోమ్ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్థి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రిలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. హోమ్ కు సంబందించిన రిజిస్టర్ ను పరిశీలించారు. పిల్లలకు న్యాయ వాది లేకుంటే ఉచిత న్యాయవాదిని నియమించి వారి కేసులను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి చట్టంతో వివేదించబడిన బాలలకు సంబందించిన చట్టాలను, ఉచిత న్యాయ సహాయమును గురించి తెలియజేశారు. పిల్లలు లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వేషన్ హోమ్ సూపరింటెండెంట్ హుస్సేన్ బాష, డిస్టిక్ ప్రొబేషనరీ ఆఫీసర్ దివాకర్, సిడబ్ల్యూసీ చైర్మన్ జుబేదాబేగం, జువే నైల్ జస్టిస్ బోర్డు మెంబెర్స్ సునీత, మాధవి ఆయా సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## చిట్టేడు లో శ్రీ రాజ రాజేశ్వరి విగ్రహ ప్రతిష్ఠ

కోట సెప్టెంబర్ 16 (శ్రీ చక్ర): మండలంలోని చిట్టేడు గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి ఆలయ ప్రాంగణం నందు మంగళవారం రాజరాజేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నాగేంద్ర ఆచార్య మఠం,శ్రీ చిదానంద ఆశ్రమం చిట్టేడు వారి చేతుల మీదుగా జరిగింది. అమ్మవారి విగ్రహానికి ముందుగా వేద మంత్రాలతో అభిషేకం చేశారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వీధుల్లో తిరుగుతున్న అమ్మవారికి కాయ,కర్పూర హారతులతో భక్తులు నీరాజనం పలికారు. గ్రామోత్సవం అనంతరం దేవస్థానం వద్దకు చేరుకున్న అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిదానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ చిదానంద స్వామి మాట్లాడుతూ త్వరలో దేవస్థానం పూర్తి హంగులుతో ఏర్పాటు చేస్తామని,దీనికి ప్రజలు భక్తుల సహాయ,సహకారాలు అందజేయాలని కోరారు.



## థాయిలాండ్ లో కిడ్నాప్ కు గురైన కుటుంబానికి సీఎం సహాయ నిధి చెక్ అందజేసిన ఎమ్మెల్యే కోట్ల



డోన్, సెప్టెంబర్ 16 (శ్రీచక్ర): డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మల్కాపురం గ్రామానికి చెందిన మధు కుమార్ కుటుంబానికి సీఎం సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందించారు. గత సంవత్సరం థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో కిడ్నాప్‌కు గురైన మధు కుమార్‌ను సురక్షితంగా విడిపించేందుకు ఎమ్మెల్యే వ్యక్తిగతంగా ముందడుగు వేసి, ఆ సమయంలో ఖర్చైన మొత్తం తిరిగి ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ హామీని నిలబెట్టుకుంటూ, సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ .19 లక్షల చెక్కును ఎమ్మెల్యే మధు కుమార్ కుటుంబ సభ్యుల చేతికి అందజేశారు. ఈ సందర్భంగా మధు కుమార్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమను ఆదుకున్నందుకు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డికి మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సాయం తమ కుటుంబానికి ఎంతో ఉపశమనం కలిగించిందని, ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తున్న నాయకులకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

## గాలికుంటు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల



డోన్, సెప్టెంబర్ 16 (శ్రీచక్ర): ప్యాపిలి పట్టణ పశువైద్యశాలలో మంగళవారంగాలికుంటు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశుసంవర్ధక రంగం రైతుల ఆర్థిక పరిస్థితి బలోపేతానికి ప్రధానభూమికవహిస్తుందని,పశువులఆరోగ్యం కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. గాలికుంటు వ్యాధి నిర్మూలన కోసం ఈ టీకా కార్యక్రమం ఎంతో ప్రయోజనకరమని, ప్రతి రైతు తన పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు నాయకులు,రైతులు పెద్ద పాల్గొన్నారు.

# నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే ప్రతిపాదనలు

### నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్



కర్నూలు, సెప్టెంబర్ 16 (శ్రీచక్ర): కర్నూలు నగరాన్ని ఆధునిక సౌకర్యాలతో కూడిన స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేందుకు కీలకమైన ప్రతిపాదనను రూపొందిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం ఆయన సీతారాం నగర్, కొత్తపేట, అశోక్ నగర్‌తో పాటు పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. ప్రజల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమైన ఏడు అంశాలపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపే ప్రక్రియ జరుగుతోందని, వీటిలో ఫ్లైఓవర్ల నిర్మాణం, ఔటర్ రింగ్ రోడ్డు, ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, పచ్చదనం కోసం పార్కుల అభివృద్ధి, యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు 'ఖేలో ఇండియా' మైదానాల అభివృద్ధి వంటి అంశాలు ఉన్నాయని వెల్లడించారు. అదేవిధంగా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు అనుకూలంగా 10,000 సీటింగ్ సామర్థ్యం గల బహుళోపయోగ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కూడా ప్రతిపాదనలో ఒక ప్రధాన భాగంగా ఉ ందన్నారు. ఈ ప్రతిపాదనలు అమలులోకి వస్తే కర్నూలు నగరం కొత్త రూపురేఖలు సంతరించుకొని స్మార్ట్ సిటీ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చెందుతుందని కమిషనర్ విశ్వనాథ్ గారు విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇంచార్జి ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, డిఈఈ గిరిరాజ్, ఏఈ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో హైకోర్టును వెంటనే ఏర్పాటు చేయాలి







కర్నూల్ లీగల్, సెప్టెంబర్ 16 (శ్రీ చక్ర): కర్నూల్ లో రాష్ట్ర హైకోర్టును వెంటనే ఏర్పాటు చేయాలని కర్నూల్ హైకోర్టు సాధన సమితి నాయకులు రామాంజనేయులు, నరసింహులు, కృష్ణమూర్తిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కర్నూలు హైకోర్టు సాధన సమితి (ఐఓూ) ఆధ్వర్యంలో మంగళవారం కర్నూలు జిల్లా కోర్ట్ న్యాయదేవత విగ్రహం నుండి న్యాయవాదుల బైక్ ర్యాలీ మొదలై అంబేద్కర్ విగ్రహం, కొండారెడ్డి బురుజు, కిడ్స్ వరల్డ్, రాజవిహార్ సెంటర్ మీదుగా కలెక్టరేట్ కు చేరుకొని గాంధీ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం కర్నూల్ లో హైకోర్టు ఏర్పాటుకు జిల్లా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. అధికార పార్టీ జిల్లా ఎమ్మెల్యేలు క్యాబినెట్లో ఆమోదించేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైకోర్టు సాధన ఉద్యమానికి ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని వారు కోరారు. హైకోర్టు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు

# ఎర్లీ ఖరీఫ్ సీజన్ లో వర్షాల కారణంగా దెబ్బ తిన్న ఉల్లి పంట ను ఎన్యూమరేషన్ చేయండి

### ఎన్యూమరేషన్ లో పొరపాట్లు జరగకూడదుXజిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, సెప్టెంబర్ 16 (శ్రీచక్ర): ఎర్లీ ఖరీఫ్ సీజన్ లో వర్షాల కారణంగా దెబ్బ తిన్న ఉల్లి పంట ను ఎన్యూమరేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు..మంగళవారం ఉదయం ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, వ్యవసాయ అధికారులు, మండల స్పెషల్ అధికారులతో జిల్లా కలెక్టర్ విజయవాడ నుండి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యూమరేషన్ లో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా ఎన్యూమరేషన్ ను జాగ్రత్తగా చేయాలన్నారు. మీరు పంపిన డేటాను వర్షపాత నివేదిక తో కో రిలేట్ చేసుకొని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని కలెక్టర్ తెలిపారు. అలాగే ఉల్లి పంట పక్వానికి రాక ముందే కోయకుండా, 110 రోజుల తర్వాత కోసి, తదుపరి బాగా ఆరబెట్టి, గ్రేడింగ్ చేసుకుని రైతుకు మార్కెట్ కు తీసుకొని వచ్చే విధంగా గ్రామ హార్టికల్చర్ అధికారి, గ్రామ వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. 110 రోజులు పంటను పండించకుండా, క్యూరింగ్ చేయకుండా రైతులు ఉల్లి పంటను మార్కెట్ కి తీసుకొని వస్తున్నారని, తద్వారా మంచి ధర రైతులకు రావడం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే టమోటో పైన నల్ల నల్లగా మచ్చలు వస్తున్నాయని, టమోటో కు మంచి ధర రావడం లేదని ప్రతికూల వార్తలు వస్తున్నాయన్నారు.. మొక్కల సంరక్షణ చర్యలలో భాగంగా టమోటో పంట బాగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు, టమోటో కి మంచి ధర వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు..ఉల్లి పంట క్రాప్ బుకింగ్ శనివారం లోపు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య మాట్లాడుతూ ఉల్లి పంట ఈ క్రాప్ బుకింగ్ 100 శాతం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# మిద్దె తోట పెంపకదారులకు బహుమతులు

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

### ఔత్సాహికులు సచివాలయాల్లో వివరాలు ఇవ్వాలి

### 20న కార్పొరేషన్ కార్యాలయం, శానిటేషన్ డివిజన్లలో మొక్కల పంపిణీ



కర్నూలు, సెప్టెంబర్ 16 (శ్రీచక్ర): కర్నూలు నగరాన్ని పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా "హరిత ఆంధ్ర" అంశంతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమిషనర్ పి..విశ్వనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి మేడపై, అపార్టుమెంట్ల బాల్కనీలలో మొక్కలు, పండ్ల చెట్లు, కూరగాయలు పెంచడాన్ని ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉత్తమంగా తోటలు పెంచుతున్న ఔత్సాహికులకు నగరపాలక సంస్థ నుండి బహుమతులు అందజేయబడతాయని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు తమ పేర్లను సంబంధిత సచివాలయం పరిధిలోని శానిటేషన్ కార్యదర్శుల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు చేసిన తోటలను శానిటేషన్ కార్యదర్శులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు పరిశీలించి ఉత్తమమైన వారిని ఎంపిక చేస్తారని వెల్లడించారు. మొత్తం పదహారు శానిటేషన్ డివిజన్లో పరిధిలో అలాగే నగరపాలక సంస్థ కార్యాలయంలో ఈ నెల 20న ఉచితంగా మొక్కల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, అంతేకాక ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వివిధ సంస్థలు తమ పరిసరాలను హరిత ప్రాంగణాలుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ లక్ష్య సాధనలో స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొనాలని నగరపాలక సంస్థ విజ్ఞప్తి చేస్తుందన్నారు. మొక్కల పంపిణీ నగరపాలక కార్యాలయంతో పాటు పదహారు శానిటేషన్ విభాగాల ద్వారా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రతి గృహం, ప్రతి కార్యాలయం, ప్రతి పాఠశాల, హాస్టల్స్ ఒక తోటగా మారితే, కర్నూలు నిజమైన స్వచ్ఛ హరిత నగరంగా అవతరిస్తుందని కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# పత్తి కాయ పగలడానికి పొటాషియం నైట్రేట్ వాడండి

### -జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి నాగ సరోజమ్మ





మంత్రాలయం , సెప్టెంబర్ 16,(శ్రీచక్ర ) : పత్తి కాయ పగలడానికి పొటాషియం నైట్రేట్ ఐదు గ్రాముల లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి నాగసరోజమ్మ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని మాధవరం ,రచ్చ మర్రి గ్రామాలలో మండల వ్యవసాయాధికారి జీరా గణేష్ అధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం పత్తి పంటలో తీసుకోవలసిన జాగ్రత్తల పై రైతులకు వివరించారు. ఎమ్మిగనూరు వ్యవసాయాధికారి ఏడిఏ మహమ్మద్ ఖాద్రి మాట్లాడుతూ రైతులు నానో యూరియా వైపు మొగ్గ చూపాలన్నారు. ప్రతి రైతు తప్పకుండా పంట నమోదు చేసుకోవాలన్నారు. ఉ ల్లి వేసుకున్న ప్రతి రైతు మార్కెట్ యార్డులో ప్రభుత్వం క్వింటాలకు రూ. 1200 కొనుగోలు చేస్తుందని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఏఈఓ తిరుమలరెడ్డి , వీఏఏ లు రాజేష్, విజయ్, సురేంద్ర ,రంజాన్ పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు హైస్కూల్ విద్యార్థిని ఎంపిక



మంత్రాలయం , సెప్టెంబర్ 16,(శ్రీచక్ర) : రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మంత్రాలయంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని బి అక్షయ ఎంపికైనట్లు మంగళవారం పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు నరసింహా రాజ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం మండల కేంద్రమైన కోసిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర గ్రౌండ్ నందు రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్వర్యంలో జూనియర్ బాలబాలికల కబడ్డీ జట్లను ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగామంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని బి . అక్షయ , రైడింగ్ డిపెండింగ్ స్కిల్స్ చక్కగా రాణించి కర్నూలు జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికైంది. కర్నూలు జిల్లా జట్టు తరపున రాష్ట్రస్థాయి పోటీలు ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడిలో ఈనెల 22వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరుగుతా యన్నారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటిలకు ఎంపికైన విద్యార్థినికి పాఠశాల ఉపాధ్యాయులు సుల్తానా, ఉమామహేశ్వరి, వరలక్ష్మి అభినందించారు.

## అధిక రేట్లు తో అమ్మితే కఠిన చర్యలు ఫర్టిలైజర్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

కోట సెప్టెంబర్ 16 (శ్రీ చక్ర): రైతులకు యూరియా ను అధిక రేట్లతో అమ్మితే సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు ఉంటాయని విజిలెన్స్ ఏవో ఎన్.రామాంజనేయరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం కోట మండలంలోని బాలాజీ ఫర్టిలైజర్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం విజిలెన్స్ అధికారులు ఎన్. రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో యూరియా కొరత లేదని,రైతులకు యూరియా అవసరం లేకపోయినా అమ్మడానికి ప్రేరేపించినా గానీ,అధిక రేట్లతో అమ్మడం,బ్లాక్ లో హోల్డ్ చేయడం గానీ చేస్తే సంబంధిత డీలర్లు పై కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ వెంకటాద్రి, స్థానిక ఏ ఓ సుచేంద్ర ప్రసాద్,వి ఏ ఏ సాయి ఉన్నారు.






## మహిళల కిక్ బాక్సింగ్ విజేతలకు స్వర్ణ పథకాలు




రామచంద్రపురం, సెప్టెంబర్ 16( శ్రీచక్ర)విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలోని బాక్సింగ్ హాల్లో ఈనెల 14 వ తేదీన జరిగిన ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీల్లో రామచంద్ర పురానికి చెందిన కారుమూరి లేఖ నిహారిక కిక్ లైట్,పాయింట్ ఫైట్, క్రియేటివ్ ఫామ్ వెపన్, విభాగాలలో మూడు స్వర్ణ పథకాలను ,డి.హేమన్య క్రియేటివ్ ఫామ్ విభాగంలో స్వర్ణ పథకాన్ని పాయింట్ ఫైట్ విభాగంలో రజత పథకాన్ని సాధించారు. వీరికి విశాఖపట్నం వెస్ట్ ఎమ్మెల్యే పి.వి గణబాబు చేతుల మీదుగా పథకాలను విజేతలకు అందజేశారు. ఈ పోటీలను స్టేట్ కిక్ బాక్సింగ్ ప్రెసిడెంట్ జి. ఆనందబాలు నిర్వహించగా విశాఖ ప్రెసిడెంట్ జోగారావు సెక్రటరీ సి.హెచ్.సంతోష్ కుమార్ రాజమండ్రి కిక్ బాక్సింగ్ సెక్రటరీ ఎన్. గిరి వెంకటరమణ ఈ పోటీలకు రెఫరీలు న్యాయ నిర్నేతలుగా వ్యవహరించి నట్లు కోనసీమ జిల్లా కిక్ బాక్సింగ్ ప్రెసిడెంట్ బల్లిపాటి కెంపురత్నం కోచ్ యండమూరి అంజనీ కుమార్ తెలిపారు.

## నేత్రదానంతో ఆదర్శంగా నిలిచిన మృతురాలు కుటుంబం



రామచంద్రపురం , సెప్టెంబర్ 16 (శ్రీచక్ర)రామచంద్రపురం మండలం తాడిపల్లికి చెందిన మాధవరపు మంగయ్యమ్మ(65) సోమవారం రాత్రి 12 గంటలకు హఠాన్మరణం చెందారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు మాధవరపు ఆదినారాయణ భార్య మంగయ్యమ్మ మరణంతో గ్రామంలో విషాదం చోటు చేసుకుంది.ఈ నేపథ్యంలో ఆయన కుటుంబం తీసుకున్న ఆదర్శనీయమైన నిర్ణయం ఇద్దరు అందుల జీవితాల్లో వెలుగులు నింపింది.మరణించిన మంగయ్యమ్మ నేత్రాలను మంగళవారం బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ కు దానం చేయడానికి ఆమె కుమారుడు మాధవరపు శ్రీరామమూర్తి, కుమార్తె కొర్ల శేషారత్నం ముందుకు వచ్చారు. కుటుంబ సభ్యురాలిని కోల్పోయిన దుఃఖంలో కూడా నేత్రదానం చేయడం ద్వారా అందరికీ ఆదర్శంగా నిలిచారు.ఈనిర్ణయంతో పలువురికి ఆదర్శంగా నిలిచినఆకుటుంబాన్నిగ్రామస్తులు ఈసందర్భంగా అభినందించారు.

## నేటి నుంచి స్వస్థ నారీ సశక్త్ పరివార్ గ్రామసభలు

**గొల్లపాలెం మెడికల్ ఆఫీసర్ సౌజన్య.**



కాజులూరు, సెప్టెంబర్ 16( శ్రీచక్ర) ఈనెల 17 తేదీ నుండి వచ్చేనెల 02. తేదీ వరూ గొల్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గ్రామాల్లో ఆరోగ్యాకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం శిబిరలు ఏర్పాటు చేసి వైద్యసేవలు అందించనున్నట్లు కార్యక్రమం గొల్లపాలెం పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ ఎన్. సౌజన్య తెలియజేశారు. ఈమేలకు ఆమె మంగళవారం పిహెచ్ సి లో ఈవిషయాన్ని స్థానిక విలేఖర్లకుతెలిపారు. ఈసంర్భంగా డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గొల్లపాలెం పరిధిలోని అన్ని హెచ్ డబ్ల్యు సి గ్రామాల్లో వైద్య శిబిరలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేసారు ఈకార్యక్రమంలో మొదటి రోజు బుదవారం కాజులూరు మండలం ఆర్యావటం సచివాలయం నందు జరుగుతుందని ఈ వైద్య శిబిరంలలో ఎన్ సి డి స్క్రీనింగ్ కేన్సర్ స్క్రీనింగ్, ఎమ్ సి హెచ్ సేవలు ఇమ్యూనిజషన్,అనేమియా స్క్రీనింగ్, దీంతోపాటు మెన్స్ట్రువల్ పోషణ అవగాహన, కార్యక్రమంలో టి.బి స్క్రీనింగ్రక్తదానం అవగాహ తదితరు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈఅవకా శాన్ని ప్రజలు మహిళలు ఉపయోగిచుకోవాలని సౌజన్య కోరారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కి సాదర వీడ్కోలు.

తిరుపతి,సెప్టెంబర్ 16(శ్రీచక్ర):తిరుపతి జిల్లా మూడు రోజుల పర్యటన అనంతరం తిరుగుప్రయాణం అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కి మంగళవారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం నందు జిల్లా ఇంచార్జి కలెక్టర్ శుభం బన్సల్ సాదర వీడ్కోలు పలికారు.అడిషనల్ ఎస్పీ కె.రవి మనోహరాచారి,రేణిగుంట డి ఎన్ వి వై. శ్రీనివాసరావు,రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కి సాదర వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.



## ద్రాక్షారామంలో బిజెపి సేవా పక్వాడ్.





రామచంద్రపురం, సెప్టెంబర్ 16( శ్రీచక్ర)రామచంద్రపురం మండలం ద్రాక్షారామ గ్రామంలో మండల బిజెపి అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో హసన్ బాద సర్పంచ్, మండల బిజెపి సేవా పక్వాడ కన్వీనర్ నాగిరెడ్డి సతీష్ రావు, కో కన్వీనర్ ఇంధన సత్యనారాయణ,జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు వాడ్రేవు వెంకటరావు తదితర బిజెపి నాయకులు ద్రాక్షారామ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ విద్యార్థులక బుదవారం ప్రధాని మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న సేవా పక్వాడ కార్యక్రమాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బిజెపి మండల సేవా పక్వాడ కన్వీనర్ నాగిరెడ్డి సతీష్ రావు మాట్లాడుతూ మోడీ జన్మదిన వేడుకలు వారి ఆదేశానుసారం సేవా కార్యక్రమాల ద్వారా రామచంద్రపురం రూరల్ గ్రామాలలోనిర్వహించనున్నామని, కావున ప్రతీ ఒక్కరూ స్వచ్ఛత అభియాన్, మొక్కలు నాటడం,ప్లాస్టిక్ వాడకం నివారించడం, పర్యావరణ పరిరక్షణ,రక్తదానం,ఆరోగ్యం శిబిరాలాలో పాల్గొనడం వంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని తద్వారా మోడీకి దేశానికి మద్దతుగా నిలవాలని కోరారు. ప్రతీ గ్రామంలోనూ మోడీ కూటమి ప్రభుత్వం "స్వస్థ్ నారీ సశక్త్ పరివార్" ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాలు పేరుతో ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తుందని కాబట్టి ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి మండల వ్యవసాయ సహకార సొసైటీ ల వద్ద అందుబాటులో యూరియా





జీలుగుమిల్లి సెప్టెంబర్ 16 (శ్రీ చక్ర) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల పరిధిలో గల వ్యవసాయ సహకార సొసైటీల వద్ద జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ భాషా యూరియా నిలువలను పరిశీలించడం జరిగింది . ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి హబీబ్ భాషా మాట్లాడుతూ యూరియా కొరతపై ఎవరు అపోహాలు చెందవద్దని జీలుగుమిల్లి. దర్భ గూడెం. కామయ్యపాలెం. ములగలంపల్లి అన్ని ప్రాథమిక వ్యవసాయ కేంద్రాల వద్ద యూరియా అందుబాటులోఉందని ప్రతి రైతు పంట నమోదు చేయించుకున్న వారు మరియు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఉన్నటువంటి రైతులకు అందుబాటులో యూరియా ఉందని అన్నారు .ఈ కార్యక్రమంలో ఐటిడిఏ.కె ఆర్ పురం .పీజీ బుజ్జి బాబు. జీలుగుమిల్లి వ్యవసాయ అధికారి కే. గంగాధర్ పాల్గొన్నారు

## పొదుపు రుణాలు తో మహిళాభివృద్ధి...,

### స్త్రీనిధి ఏ జీ ఎమ్ హేమంత్,దాసరి.మల్లేశ్వరయ్య...,

### వెలుగు ఏపీఎం అనీలా ఆధ్వర్యంలో వి ఓ ఏ ల సమావేశం...,




కోట సెప్టెంబర్ 16 (శ్రీ చక్ర): పొదుపు రుణాలు మహిళాభివృద్ధి కి ఎంతో దోహదపడుతుందని స్త్రీనిధి ఏ జీ ఎమ్ హేమంత్,స్త్రీనిధి మేనేజర్ దాసరి.మల్లేశ్వరయ్య లు అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం కోట మండలంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో వెలుగు ఏ పి ఎమ్ అనీలా ఆధ్వర్యంలో వి ఓ ఏ లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్త్రీనిధి ఏజీఎమ్ హేమంత్, స్త్రీనిధి మేనేజర్ మల్లేశ్వరయ్య లు హాజరయ్యారు.ఈ మేరకు మండలంలోని సంఘ బంధాల 37 వి ఓ ఏ లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు విషయాలపై అవగాహన కల్పించారు.మండల పరిధిలోని పొదుపు సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో బ్యాంకుల్లో జమ చేసే విధంగా చూసుకోవాలన్నారు. అంతేకాకుండా పొదుపు సభ్యులకు రుణాల పైన అవగాహన కల్పించే విధంగా సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు.పొదుపు ద్వారా తీసుకున్న రుణాలతో ప్రతి కుటుంబం ఆర్థిక అభివృద్ధి మార్గంలో ఉండాలని తెలిపారు. అనంతరం 37 మంది ఈవో ఏలకు బయోమెట్రిక్ డివైజర్లను ఏజీఎం హేమంత్,స్త్రీ నిధి మేనేజర్ మల్లేశ్వరయ్య,ఏటీఎమ్ అనిలా చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వెలుగు ఏపీఎం అనిలా,సీసీలు ప్రసాద్ ,శంకరయ్య, శ్రీకాంత్,అలివేలమ్మ,భాస్కర్,అకౌంటెంట్ హిమబిందు,భారతి, తదితర వి ఓ ఏ లు పాల్గొన్నారు.

## బిజెపి నేత సురేష్ మృతిపట్ల సంతాపం తెలిపిన బిజెపి ప్రముఖులు



సత్యవేడు,సెప్టెంబర్ 16(శ్రీచక్ర):బిజెపి మండల నేత అప్పంబట్టు సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన సురేష్ రెడ్డి 36 ఆకస్మిక మృతితో ఆ పార్టీ రాష్ట్ర జిల్లాస్థాయి నేతలు మంగళవారం ఆ గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించి పార్థివ దేహం వద్ద సంతాపం తెలుపుతూ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకుడు ఉత్సాహవంతుడు ప్రజా బలం గల నాయకుడు మృతి చెందడం బిజెపికి తీరని లోటని ఆవేదన వ్యక్తపరిచారు.పార్టీ తరఫున కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు.20 వేలు నగదు సాయం చేశారు.కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి,జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రప్ప,కౌన్సిల్ మెంబెర్ ముని సుబ్రహ్మణ్యం, జిల్లా కార్యదర్శి ముని కృష్ణయ్య మండల అధ్యక్షుడు కుబేంద్రన్, నాయకులు ఆనంద్ నాయుడు, మునిశేఖర్,పురుషోత్తం, మునిరత్నం,వెంకటేశులు, వెంకటరమణ రాజు,హెన్రీ,లు పాల్గొని బిజెపి పతాకాన్ని ఆయన పార్థివ దీపం దేహంపై కప్పి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## మంత్రి సుభాష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ రాహుల్ మీనా.



రామచంద్రపురం,సెప్టెంబర్ 16( శ్రీచక్ర)రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతన ఎస్పీ రాహుల్ మీనా మంగళవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు పరస్పరం అభినందనలు తెలియజేసుకున్నారు. తొలుతఎస్పీరాహుల్మీనామంత్రికిపూలమొక్కను అందించగా ప్రతిస్పంద నగా మంత్రి సుభాష్ ఎస్పీ ను దుస్సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని శాంతి భద్రతలు, ఇతర అంశాలపై తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు ముచ్చటించారు .

## అధిష్టానం నిర్ణయించిన వారికే అధ్యక్ష పదవి..... రమాకాంత్ రెడ్డి



పెద్ద కడబూరు, సెప్టెంబర్ 16, ( శ్రీ చక్ర ) : టిడిపి అధిష్టానం నిర్ణయించిన వారికే మండల అధ్యక్ష పదవి దక్కుతుందని తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడబూరు లో ఆయన తన స్వగృహం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు,అభిమానుల మేరకే అధ్యక్ష పదవి పార్టీ అధిష్టాన నిర్ణయం ఉంటుందని, ఎవరో చెబితే అధ్యక్ష పదవి రాదన్నారు. టిడిపి అధిష్టానం మండలంలో అన్ని గ్రామాలలో పూర్తిస్థాయి విచారణ చేపట్టిన అనంతరమే అధ్యక్ష పదవి అర్హులైన వారికి కట్టుబెడుతుందన్నారు. అయితే ఇదివరకే మండలంలో 15 సంవత్సరాలుగా బసలదొడ్డి ఈరన్న మండల అధ్యక్షుడిగా కొనసాగాడని, పార్టీ అధిష్టానం మేరకు రెండుసార్లు కంటే ఎక్కువసార్లు అధ్యక్ష పదవి అవకాశం ఉండదని,ఈసారి పార్టీ అధిష్టానం అవకాశం ఇస్తే కురుబ సోదరుడైన దిద్దికాటి మల్లికార్జున కు మండల అధ్యక్ష పదవి దక్కుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే మండలంలో అధ్యక్ష పదవికి త్రిముఖ పోటీ అన్న అపోహాలు వద్దని, అధ్యక్ష పదవిపై పార్టీ అధిష్టానం అతి త్వరలోనే నిర్ణయిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు, దిద్దికాటి మల్లికార్జున, నాయకులు బొగ్గుల తిక్కన్న,కుంటి ఈరన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో తిరుమూరు. మురళి కు ఘన సన్మానం...,



కోట సెప్టెంబర్ 16 (శ్రీ చక్ర): కోట మండలంలోని కొత్తపట్నం పంచాయతీకి చెందిన కోట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుమూరు.మురళి ని గూడూరు లోని టిడిపి పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే పాశం. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గూడూరు టీడీపీ పార్టీ కార్యాలయంలో కోట టిడిపి నాయకులు,పొదుపు సంఘ సభ్యులు కలిసి పూలమాలు ,శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. అదేవిధంగా ప్రస్తుతం టిడిపి పార్టీ బలోపేతనానికి కోట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుమూరు.మురళి మరెంతగా కృషి చేస్తున్నారని స్థానిక టిడిపి నాయకులు కొనియాడారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తిరుమూరు. మురళి కి స్థానిక టిడిపి నాయకులు పలు సలహాలు,సూచనలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కోట మండల పార్టీ అధ్యక్షులు పలగాటి.భాస్కర్ రెడ్డి,నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి,తిరుపతి పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్,బందిల. రఘురామయ్య,నెల్లూరు మోహన్ రెడ్డి, కోకర్ల.మధు యాదవ్,షేక్.మస్తాన్ భాష,దారా.సురేష్,కోట వెలుగు కార్యాలయం ఏపిఎం అనీలా,తదితర పొదుపు సభ్యులు ఉన్నారు.

# మళ్లీ రుషికొండ ప్యాలెస్ ట్రిక్స్

విశాఖపట్టణం, సెప్టెంబర్ 16,రుషికొండ ప్యాలెస్‌పై వైసిపి పొలిటికల్ గేమ్ మొదలుపెట్టింది.. రుషికొండకు సంబంధించి నిన్న మొన్నటి వరకు కూటమి ప్రభుత్వం వైసీపీ అధ్యక్షుడితో పాటు, నాయకులపైన ఎన్ని విమర్శలు చేసిన వారు సైలెంట్ గా గడిపేశారు.. పార్టీ అధినేత ఆలోచనో లేదా నాయకుల సొంత నిర్ణయాలో తెలియదు కానీ వాయిస్ పెంచుతున్నారు. రిషికొండ ప్యాలెస్ ను ముందు పెట్టి వైసీపీపై ముప్పేట దాడి చేస్తున్న కూటమి పార్టీలను రుషికొండ ప్యాలెస్ వినియోగంపై సలహాలిస్తూనే మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలనుకునే ఆలోచనను ఆయుధాలుగా మలుచుకుని వైసీపీ వాయిస్ పెంచి రివర్స్ కౌంటర్ ఇస్తుంది.. కూటమి ప్రభుత్వం టార్గెట్ చేస్తున్న రిషికొండ ప్యాలెస్, మెడికల్ కాలేజీలను ఆయుధాలుగా మార్చుకోవడం వెనక వైసీపీ ప్లాన్ ఏంటి? రుషికొండపై ఎదురు దాడి మొదలుపెట్టిన వైసీపీ. రుషికొండ ప్యాలెస్‌కు సంబంధించి కూటమి ప్రభుత్వంపై వైసీపీ ఎదురుదాడి మొదలుపెట్టింది.. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ దానిపై క్రియాశీలక పోరాటం చేయడం స్టార్ట్ చేసింది.. ఇప్పటివరకు కూటమి నాయకుల మీదే తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తూ వచ్చిన పార్టీ నాయకులు ఇప్పుడు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై పోరాటం చేసి ప్రజల్లో మనుగడ సాగించడానికి వాయిస్ పెంచుతున్నట్లు కనిపిస్తోంది.. అధికారాన్ని కోల్పోయిన తర్వాత వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి బెంగళూరు, తాడేపల్లి ప్యాలెస్‌లకే ఎక్కువగా పరిమితం కావడం, కేవలం పరామర్శలు, ఫంక్షన్లకు అటెండ్ అవుతుండడంతో వైసిపి నాయకుల్లో కూడా కొంత నిరుత్సాహం కనిపిస్తూ వచ్చింది.. రైతు సమస్యలపై ఆందోళనల్లో మాత్రమే కనిపించిన జగన్. ఇలాగే ఉంటే మళ్లీ వైసీపీ పార్టీని 2019 కి ముందు ఉన్నట్లు లైన్లో పెట్టడం కష్టం అనుకున్నారో ఏమో తెలియదు గానీ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై వాయిస్ పెంచి యుద్ధం ప్రకటిస్తున్నట్లు వైసీపీ చేపడుతున్న ఆందోళన బట్టి తెలుస్తోంది. ఇప్పుడు వరకు కేవలం పార్టీ అధ్యక్షుడు జగన్ మాత్రమే మామిడి, మిర్చి రైతులు మద్దతు ధరలపై నేరుగా ఆందోళనల్లో పాల్గొనడం.. విద్యార్థుల పక్షాన ఫీజు పోరు, తల్లికి వందనం లాంటి పార్టీ కార్యక్రమాలకు జగన్ పిలుపునిచ్చినా జిల్లాల్లో నాయకులు మాత్రమే పాల్గొని ఆందోళనలు నిర్వహించారు. ఇప్పుడు ఏకంగా వైసిపి అధ్యక్షుడు జగన్‌తో పాటు పార్టీ నాయకులు గట్టిగా గళం విప్పి మాట్లాడుతున్నట్లు కనిపిస్తుంది. రుషికొండ ప్యాలెస్‌ను ఎత్తిచూపుతూ వైసీపీపై విమర్శలు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీ ఆర్థిక రాజధాని విశాఖలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన రుషికొండ ప్యాలెస్ నిర్మాణాలను ఎత్తిచూపుతూ కూటమి నేతలు తీవ్రస్థాయిలో వైసీపీ అధ్యక్షుడు జగన్ పైన, పార్టీ నాయకులు పైన విమర్శలు చేస్తూనే వస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్న ఇప్పటికీ కూడా రుషికొండ ప్యాలెస్ పై కూటమి నాయకులు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నా.. ఇప్పటివరకు వైసీపీలో ఏ ఒక్కరు కూడా గట్టిగా వాయిస్ వినిపించి తిప్పి కొట్టే ప్రయత్నం చేయలేదు.. జగన్ సొంతగా వాడుకోవడానికి ప్యాలెస్ నిర్మించారని ఆరోపణలు. విశాఖ రాజధాని అయితే రిషికొండ ప్యాలెస్ లో సీఎం హోదాలో జగన్ ఉంటారు, జగన్ సొంతానికి వాడుకోవడానికి 500 కోట్లతో ప్యాలస్ లు నిర్మించుకున్నారని కూటమి జోరుగా విమర్శలు చేస్తున్నా ఆ విమర్శలను వైసీపీ తిప్పి కొట్టలేకపోయింది.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర తర్వాత కూడా రుషికొండ ప్యాలెస్ ను వినియోగంలోకి తీసుకు రాకపోవడంతో మళ్లీ రాజకీయం రుషికొండ ప్యాలెస్ చుట్టూ తిరగడం మొదలైంది.. ఇప్పటికే రిషికొండ ప్యాలెస్ ను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లో పరిశీలించారు. రెండోసారి రిషికొండ భవనాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్మాణంలో లోపాలు ఉన్నాయని నాణ్యత లేకపోవడంతో భవనాల పెచ్చులు ఊడిపోతున్నాయని తీవ్రస్థాయిలో విమర్శలు చేయడంతో మళ్లీ రుషికొండ రాజకీయం ఏపీ రాజకీయాల్లో మొదలైంది. ప్రస్తుతం ఎదురుదాడికి సిద్ధమైన వైసీపీ. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటివరకు రిషికొండ ప్యాలెస్‌ను బూచిగా చూపిస్తూ వైసీపీపై మాటల దాడి చేస్తూనే ఉంది.. అయినా మొదటి నుంచి కౌంటర్ ఇవ్వడానికి వైసీపీ ఆత్మరక్షణలో పడినట్లు కనిపించినా, ప్రస్తుతం ఎదురుదాడి చేయడానికి సిద్ధమైనట్లు కనిపిస్తుంది? వైసిపిలో ఆ పార్టీ ఓటమి తర్వాత ఏ పని మొదలు పెట్టాలన్నా ఎలాంటి విమర్శ చేయాలన్నా, కొన్ని నిర్ణయాలను ప్రజలకు, నాయకులకు చేరవేసే విధంగా చెప్పాలన్న ఠక్కున గుర్తొచ్చే ఒకే ఒక్క నాయకుడు మండలి ప్రతిపక్ష నేతగా ఉన్న బొత్స సత్యనారాయణ? బొత్స రిషికొండ భవనాల విషయంలో కూటమి ప్రభుత్వానికి ఘాటుగానే కౌంటర్ ఇస్తూ భవనాలను వినియోగంలోకి తీసుకువచ్చి ఆదాయం ఎలా సమకూర్చుకోవాలో లాంటి సలహాలు కూడా ఇవ్వడానికి సిద్ధమయ్యారు. ఆదాయం ఎలా సమకూర్చుకోవాలో బొత్స సలహాలు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రుషికొండ ప్యాలెస్‌ను రెండోసారి పరిశీలించి, అధికారులతో రివ్యూ నిర్వహించిన తర్వాత ప్రభుత్వానికి రిషికొండ ప్యాలెస్ వినియోగంలోకి తీసుకు రావడంపై కొన్ని సిఫార్సులు కూడా చేశారు. ఇలా పవన్ కళ్యాణ్ రిషికొండ భవనాలను పరిశీలించి పెచ్చులు ఊడిపోతున్నాయి అని విమర్శలు చేశారో లేదో క్షణాల్లో రాష్ట్ర ప్రభుత్వం రిషికొండ భవనాలను వినియోగంలోకి తీసుకురావడానికి ముగ్గురు మంత్రులతో కూడిన ఉప సంఘాన్ని నియమించి రెండు నెలల్లో నిర్ణయం తీసుకుంటామని ప్రకటన చేయడంతో పాటు అసెంబ్లీలో చర్చించి ఏక నిర్ణయం తీసుకుంటామని చెప్పేసింది.. ఇప్పటివరకు కూటమికి ఆయుధంగా మారిన రిషికొండ ప్యాలెస్ భవనాల వినియోగంలోకి తీసుకొచ్చే అంశాన్ని వైసీపీ మెయిన్ టార్గెట్ గా తీసుకుని తన వాయిస్‌ని రైజ్ చేసే పనిలో పడింది. మెంటల్ ఆస్పత్రిగా మార్చాలని అశోక్‌గజపతి సూచన. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య రిషికొండ ప్యాలెస్‌ని ఎలా వినియోగంలోకి తీసుకురావాలనే అంశంపై తీవ్రస్థాయిలో విమర్శలపర్వం కొనసాగుతున్న తరుణంలో గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు రుషికొండ ప్యాలెస్ ను మెంటల్ హాస్పిటల్‌గా మారిస్తే బెటర్ అనే సూచన చేశారు.. 450 కోట్లతో నిర్మించిన భవనాలు వృధాగా వదిలేసే బదులు మెంటల్ హాస్పిటల్ గా మార్చి రిషికొండ ప్యాలెస్ ను నిర్మించిన వాళ్లను దానిలో ఉంచితే సరిపోతుందని రాజకీయ విమర్శలు చేశారు. జగన్ ఆ భవనాలను నిర్మించే బదులు ఉత్తరాంధ్రలో సుజల స్రవంతి పథకం పూర్తి చేసి ఉంటే ప్రజలకు మంచి నీటిని అందించే అవకాశం ఉండేదని, కానీ గత ప్రభుత్వం అలా చేయలేదని అశోక్ గజపతిరాజు మండిపడ్డారు. అశోక్ వ్యాఖ్యలపై బొత్స సత్తిబాబు కౌంటర్. గవర్నర్ హోదాలో ఉన్న అశోక్ గజపతిరాజు రాజకీయాలు ఎలా మాట్లాడుతారంటూ మాజీమంత్రి బొత్స సత్యనారాయణ ఘాటుగా స్పందించారు? రిషికొండ భవనాలను మెంటల్ హాస్పటల్ గా మార్చాలని స్టేట్మెంట్ ఇచ్చిన వాళ్లకే మతిస్థిమితం సరిగ్గా లేనట్లు ఉందని బొత్స తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. అసలు గవర్నర్ హోదాలో ఉండి రాజకీయాలు మాట్లాడొచ్చా అని ప్రశ్నిస్తూనే, 450 కోట్లతో నిర్మించిన భవనాలు పెచ్చులుడుతున్నాయని పవన్ కళ్యాణ్ చేత ఎత్తి చూపించే బదులు నిర్మాణాలు చేపట్టిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవచ్చు కదా అంటూ పవన్ కళ్యాణ్ ని, ప్రభుత్వాన్ని నేరుగా ప్రశ్నిస్తున్నారు.. రిషికొండ భవనాలకు ఏ ప్రభుత్వ హయాంలో బిల్లులు చెల్లించారో కూడా బయట పెట్టాలని బొత్స ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నారు.. తెరపైకి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యవహారం. కూటమి అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటివరకు రిషికొండ భవనాలను ఎలా వినియోగంలోకి తీసుకురావాలో అర్థం కావడం లేదని ప్రభుత్వ పెద్దలు అంటున్నారు. ఆ క్రమంలో ప్రభుత్వానికి బొత్స సత్యనారాయణ ఓ ఉచిత సలహా కూడా ఇచ్చారు.. రిషికొండ భవనాలను ఖాళీగా ఉంచే బదులు డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కి ఇస్తే సంవత్సరానికి 25 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం ఆ నిర్ణయం ఎందుకు తీసుకోవడం లేదని వాయిస్ పెంచి మరి ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకుంటే ఇతర రాష్ట్రాలకు వెళ్లి డెస్టినేషన్ మ్యారేజ్ చేసుకున్న ఎంతోమంది రిషికొండ ప్యాలెస్‌పై ఫంక్షన్లు చేయడం వల్ల భారీగా ఆదాయం వస్తుంది అని, ప్రతి సంవత్సరం రిసార్ట్స్ నుండి 8 కోట్ల ఆదాయం వచ్చేది అని పదే పదే చెప్పే కూటమి ప్రభుత్వం తాను ఇచ్చే సలహాలు పాటిస్తే 25 కోట్లు ఆదాయం వస్తుందని సలహాతో.. ప్రభుత్వ విమర్శలకు ఘాటుగా రిప్లై ఇస్తున్నారు. రిషికొండ ప్యాలెస్ మీద వైసీపీ వాయిస్ పెంచుతున్న సమయంలోనే రాష్ట్రంలో ఉన్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యవహారం ఫోకస్ అవుతోంది నుండి ముప్పేట దాడి చేసి టిడిపిని ఇరకటం లో పెట్టడానికి వాయిస్ పెంచి మరి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నట్లు కనిపిస్తుంది. సైలెంట్ గా ఉన్న వైసిపి తన వ్యవహార శైలిని మార్చుకుని ముందు ముందు వాయిస్‌ని ఇదేవిధంగా రైజ్ చేస్తుందో లేదా ప్రారంభించి తర్వాత చూసుకుందాంలే అనుకున్నట్లు వదిలేస్తుందో వేచి చూడాలి.

## దూరమైన నేతలు..ఇక దూరమే

విజయవాడ, సెప్టెంబర్ 16, సీపీ అధినేత వైఎస్ జగన్ ఇక పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండే నేతలను దూరం పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. వైసీపీ ఆంధ్రప్రదేశ్ లో ఓటమి పాలయి పదిహేను నెలలు గడుస్తున్నా ఇంకా చాలా మంది నేతలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. వీరందరి పేర్లను పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి తెప్పించుకున్నట్లు సమాచారం. ఇప్పటి వరకూ యాక్టివ్ గాఉన్న నేతలు ఎవరు? దూరంగా వ్యవహరిస్తున్న నేతలు ఎవరన్న దానిపై జాబితా జగన్ కు చేరినట్లు తెలిసింది. దాదాపు వంద మందికిపైగానే నేతలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని తెలిసి జగన్ పార్టీ ముఖ్య నేతల ముందు ఇటీవల అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం వారందరికీ తాను చెప్పినట్లుగా చెప్పాలని, దూరంగా ఉండదలచుకుంటే నిక్షేపంగా పార్టీ నుంచి వెళ్లిపోవచ్చన్న సందేశం పంపాలని నేతలకు చెప్పాలని జగన్ సూచించారట. ఈ బాధ్యతను సజ్జల రామకృష్ణారెడ్డికి అప్పగించినట్లు పార్టీ లో చర్చ జరుగుతుంది. పార్టీ కష్టకాలంలో దూరంగా ఉండే వారిని తనతో పాటు కార్యకర్తలు కూడా మరోసారి దగ్గరకు తీయరని జగన్ కటువుగానే చెప్పినట్లు తెలిసింది. ఓటమిపాలయ్యామని, గత ఎన్నికల్లో పోటీ చేసిన వారికే టిక్కెట్ ఇస్తామని భావిస్తే అది భ్రమ అవుతుందని, నేతలను మార్చేందుకు కూడా తాను వెనకాడబోమని, అవసరమైతే మరో టర్మ్ అధికారానికి దూరంగా ఉంటాను కానీ, ఇటువంటి నేతలను స్పేర్ చేయనని సీరియస్ గానే హెచ్చరికలు పంపినట్లు తెలిసింది. రాష్ట్రంలో యూరియా కొరత సమస్య ఉన్నప్పటికీ ఆ నియోజకవర్గాల్లో రైతులతో కలసి ఆందోళనలో పాల్గొనకపోవడం, మెడికల్ కళాశాల ప్రయివేటీకరణపై పెదవి విప్పకపోవడం వంటి అంశాలను తీవ్రంగా పరిగణించిన జగన్ కొందరు నేతలు వారు సీనియర్లయినా పక్కన పెట్టాలని నిర్ణయించినట్లు తెలిసింది. అందులో నలుగురు సీనియర్ నేతలు కూడా ఉన్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో తమ వారసులు ఆయా నియోజకవర్గాల్లో పోటీ చేస్తారని వారు వివరణ ఇచ్చే ప్రయత్నం చేసినా వారసులను కూడా అనుమతించే ప్రసక్తి లేదని తేల్చి చెప్పినట్లు పార్టీకి చెందిన సీనియర్ నేత ఒకరు అన్నారు. దీంతో రానున్న కాలంలో నేతలందరూ బయటకు వస్తారా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

## ఆ ఎమ్మెల్యేలకు షాక్....

అనంతపురం, సెప్టెంబర్ 16, అనంతపురం పట్టణ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ను పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పట్టించుకోవడం లేదు. ఇటీవల అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభలో స్థానిక ఎమ్మెల్యే భాగస్వామ్యం ఏ మాత్రం లేకపోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. చంద్రబాబు నాయుడు దగ్గుబాటి వంటి నేతలను పక్కన పెట్టేందుకు సిద్ధమయినట్లు కనపడుతుంది. కేవలం పదిహేను నెలల్లోనే పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ఏ ఎమ్మెల్యే విషయంలోనూ ఇక ఉదారంగా వ్యవహరించకూడదన్న నిర్ణయానికి చంద్రబాబు వచ్చినట్లు తెలిసింది. అందుకు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కు తొలుత షాక్ ఇచ్చారని పార్టీలో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. వివాదాన్ని కొని తెచ్చుకుంటున్న ఎమ్మెల్యేలను దూరం పెట్టడమే మంచిదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిసైడ్ అయినట్లుంది. అందుకే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కు చెందిన నియోజకవర్గంలోనే మూడున్నర లక్షల మందితో భారీ బహిరంగసభ జరిగినా అందుకు సంబంధించిన ఏర్పాట్ల విషయంలోనూ ఆయనను దూరంగా ఉంచడంతో షాక్ ట్రీట్ మెంట్‌కుచంద్రబాబు రెడీ అయ్యారని పార్టీలో వినికిడి. సూపర్ సిక్స్ – సూపర్‌హిట్ సభ ఏర్పాట్లను అనంతపురం జిల్లాలో ఉన్న మిగిలిన ఎమ్మెల్యేలు ,మంత్రులు, దేవినేని ఉమ, వంటి వారకు మాత్రమే పర్యవేక్షించారు. దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ను ఏ విషయంలోనూ ఇన్ వాల్వ్ చేయకపోవడంతో మిగిలిన ఎమ్మెల్యేలు దారిలో పడతారని చంద్రబాబు ఈ మార్గాన్నిఎంచుకున్నట్లు కనపడుతుం ది. దగ్గుబాటి ప్రసాద్ పార్టీ హైకమాండ్ కు మరింత దగ్గరయి అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిధిలో తెలుగుదేశం పార్టీలో ఉన్న తన ప్రత్యర్థులకు చెక్ పెట్టాలనుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్ కుటుంబ సభ్యులను దూషించడంతో? పాటు నియోజకవర్గంలో పార్టీ నేతలను కలుపుకుని పోకపోవడం కూడా చంద్రబాబు ఆగ్రహానికి కారణమని అంటున్నారు. పిలిచి టిక్కెట్ ఇచ్చినా, తొలిసారి ఎమ్మెల్యేల అయిన తర్వాత పార్టీలో సీనియర్ నేతలను దూరంగా పెడుతుండటంతో పాటు వివాదాల్లో చిక్కుకోవడంతో దగ్గుబాటి ప్రసాద్ ను అనేక సార్లు చంద్రబాబు హెచ్చరించారు

## జనసేనను గాడిన పెట్టేశారా

కాకినాడ, సెప్టెంబర్ 16, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో సొంత పార్టీలో ప్రక్షాళన చేపట్టారు. ఒకరు ఇన్ ఛార్జిగా ఉంటే ఇబ్బందులు వస్తున్నాయని ఆయన గ్రహించారు. అంతేకాదు పిఠాపురం నియోజకవర్గం జనసేనలో గ్రూపులుగా తయారవ్వడంపై కూడా పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఆధిపత్యం కోసం వినియోగించుకుంటే అందరం ఇబ్బంది పడతామని హెచ్చరించారు. ఒకరు ఇన్ ఛార్జిగా వ్యవహరించడం వల్లనే




ఇలా జరుగుతుందని భావించిన పవన్ కళ్యాణ్ ఇక పిఠాపురం నియోజకవర్గంలో ఏ కార్యక్రమం జరిగినా అందుకు ఫైవ్ మెన్ కమిటీని నియమించారు.. పిఠాపురం నియోజకవర్గంలో ఇక ఏ నిర్ణయమైనా సరే ఫైవ్ మెన్ కమిటీ కూర్చుని నిర్ణయం తీసుకునేలా ఏర్పాటు చేశారు. కాకినాడ పార్లమెంటు సభ్యుడు ఉదయ్ శ్రీనివాస్ ఎమ్మెల్సీ పిడు గు హరిప్రసాద్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మలబాబు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్ చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావులను ఇన్ ఛార్జులుగా నియమించారు. దీంతో ఇప్పటివరకూ అనేక గ్రూపులుగా ఉన్నవారంతా ఒక్కటయి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఉపకరిస్తుందని పవన్ కళ్యాణ్ అంచనా వేశారు. ఉప ముఖ్యమంత్రిగా తాను పిఠాపురం నియోజకవర్గంపై పూర్తి స్థాయి దృష్టి పెట్టడం లేదు కనుక ఇప్పటి వరకూ మర్రెడ్డి శ్రీనివాసరావు ఇన్ ఛార్జిగా వ్యవహరించారు.. అయితే మర్రెడ్డి శ్రీనివాసరావు ఏకపక్ష నిర్ణయాలతో తాము ఇబ్బందులు పడుతున్నామని ఇటీవల జరిగినసమావేశంలో పవన్ కళ్యాణ్ కు జనసేన నేతలు ఫిర్యాదు చేశారు. దీంతో? వారి ముందే మర్రెడ్డిని పవన్ కళ్యాణ్ సున్నితంగా మందలించినట్లు తెలిసింది. ఒకరిచేతిలో పవర్ ఉండే కంటే ఐదుగురు కలసి తీసుకునే నిర్ణయాలు ఆలోచించి అందరికీ నచ్చేలా ఉంటాయని భావించిన పవన్ కళ్యాణ్ ఐదుగురితో ఒక కమిటీని నియమించారు. పిఠాపురంలో గెలిచారు పవన్ కళ్యాణ్. రాష్ట్రస్థాయిలో మంత్రి పదవులతో పాటు డిప్యూటీ సీఎం హోదాలో ఉండడంతో తరచూ పిఠాపురం రావడానికి కుదరదు. అందుకే నియోజకవర్గ ఇన్చార్జిగా మర్రెడ్డి శ్రీనివాసరావుకు బాధ్యతలు అప్పగించారు. అయితే శ్రీనివాసరావు పార్టీ శ్రేణులను కలుపు కెల్లడం లేదన్న విమర్శ ఉంది. ఇటీవల జనసేన సమావేశంలో పవన్ కు స్థానిక నేతలు ఫిర్యాదు చేశారు. దీంతో వారి ముందే మర్రెడ్డిని పవన్ కళ్యాణ్ సున్నితంగా మందలించినట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల ఈ ఫిర్యాదులు పెరగడంతో ఐదుగురు నేతలతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఇకనుంచి జనసేన కార్యక్రమాలన్నీ చేబ్రోలు లోని పవన్ నివాసం నుంచి నిర్వహించనున్నారు. ఇప్పటివరకు నియోజకవర్గ ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు క్యాంప్ ఆఫీసులో జనసేన కార్యకలాపాలు జరిగేవి. అయితే ఒక్కసారిగా పిఠాపురం జనసేనలో అనేక రకాల పరిణామాలు చోటు చేసుకోవడం విశేషం. దీనిపై బలమైన చర్చ నడుస్తోంది. పార్టీని గాడిలో పెట్టేందుకేనని జనసేన వర్గాలు చెబుతున్నాయిఇక తాజాగా పార్టీ పిఠాపురం నియోజకవర్గంలో జనసేన కార్యక్రమాలను చేబ్రోలులోని పవన్ కళ్యాణ్ నివాసం నుంచే నిర్వహించాలని డిసైడ్ చేయడం కూడా ఆయన తీసుకున్న కీలక నిర్ణయంగా చెప్పాలి. మర్రెడ్డి పిఠాపురంలో ఏర్పాటు చేసుకున్న పార్టీ కార్యాలయాన్ని ఖాళీ చేసి చేబ్రోలు నుంచి నిర్వహించాలన్న ఆదేశాలతో ఇప్పటికైనా పిఠాపురం నియోజవర్గంలో జనసేన గాడినపడుతుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

## లిక్కర్ కేసులో మరో చార్జిషీట్..

తిరుపతి, సెప్టెంబర్ 16, ఏపీ మద్యం కుంభకోణ కేసులో సిట్ 86 పేజీల మూడో అదనపు చార్జ్‌షీట్ దాఖలు చేసింది. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేష్ నాయుడు, నవీన్ కృష్ణ, బాలాజీ యాదవ్ లు లిక్కర్ స్కామ్‌లో కీలకంగా ఎలా వ్యవహరించారో ఇందులో వివరించినట్లుగా తెలుస్?తంది. ముఖ్యంగా మద్యం ముడుపుల రవాణా, పంపిణీ , సంబంధిత అక్రమ కార్యకలాపాల గురించి వివరాలను ఈ చార్జిషీట్‌లో పొంద పరిచారు. ఇది కేసు దర్యాప్తులో మరో ముందడుగుగా భావిస్తున్నారు.జూలై 19, 2025న 300 పేజీల ప్రాథమిక చార్జ్‌షీట్‌ను సిట్ దాఖలు చేసింది. ఆగస్టు 11, 2025న 200 పేజీల రెండో చార్జ్‌షీట్, ఇప్పుడు 86 పేజీల మూడో అదనపు చార్జ్‌షీట్ కోర్టులో నమోదు చేసింది. ఈ చార్జ్‌షీట్‌లో మద్యం ముడుపుల రవాణాలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని, అతని సహాయంతో వెంకటేష్ నాయుడు, నవీన్ కృష్ణ, బాలాజీ యాదవ్ ముడుపులను అక్రమంగా తీసుకొచ్చి పంపిణీ చేశారని పేర్కొంది. ఎన్నికల సమయంలో తెలంగాణ నుంచి ఏపీ సరిహద్దులకు రూ.8.20 కోట్ల నగదును బాలాజీ తీసుకొచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మద్యం సిండికేట్‌లో ముడుపుల సేకరణ, దాచిపెట్టడం, బ్లాక్ మనీని వైట్ మనీగా మార్చడంలో పాలుపంచుకున్నారని, అతని పీఏలు నవీన్ కృష్ణ, బాలాజీ యాదవ్ ఈ ప్రక్రియలో సహకరించారని సిట్ వెల్లడించింది. వెంకటేష్ నాయుడు చెవిరెడ్డి మిత్రుడిగా ఈ కార్యకలాపాల్లో ముఖ్య పాత్ర పోషించారని సిట్ తేల్చింది. ఈ నలుగురిలో పరారీలో ఉన్న ఇద్దర్ని ఇండోర్‌లో సిట్ అధికారులు అరెస్టు చేశారు. చెవిరెడ్డి , వెంకటేష్ నాయుడ్ని శ్రీలంకకు వెళ్తుండగా బెంగళూరులో అరెస్టు చేశారు. ఈ కేసులో మొత్తం కేసులో 19 సంస్థలు, 29 మంది వ్యక్తులు నిందితులుగా ఉన్నారు. ఇప్పటికి ఈ కేసులో సిట్ దర్యాప్తులో 268 మంది సాక్షులను విచారించగా, రూ.62 కోట్లు సీజ్ చేశారు. ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలు, ఎలక్ట్రానిక్ పరికరాల డేటా, కాల్ రికార్డులు, గూగుల్ టేక్‌అవుట్ సమాచారం వంటి ఆధారాలు చార్జ్‌షీట్‌లో సాక్ష్యాలుగా ప్రవేశ పెట్టారు.

## కొడుకు, కూతురు మధ్య విజయమ్మ

కడప, సెప్టెంబర్ 16,విజయమ్మ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి సతీమణిగా ఉమ్మడి రాష్ట్రానికి సుపరిచితం. భర్త ఉన్నంతవరకు రాజకీయాల కోసం మాట్లాడలేదు విజయమ్మ. భర్త ఏనాడైతే మరణించారో నాటి నుంచి ఆమె బయటకు వచ్చారు. ముందుగా కుమారుడి కోసం మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని అభ్యర్థించారు. తన అభ్యర్థనను తిరస్కరించడంతో వ్యతిరేకించారు. జగన్మోహన్ రెడ్డి పార్టీకి అన్నీ తానై వ్యవహరించారు. చివరకు ఆ పార్టీ అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేశారు. పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ఊరు వాడ ప్రచారం కూడా చేశారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత అదే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యారు. తన అన్న జగన్మోహన్ రెడ్డికి అండగా ఉంటూ వచ్చిన షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడంతో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు విజయమ్మ. తర్వాత షర్మిలకు అండగా నిలిచారు. అదే షర్మిల ఏపీ రాజకీయాల కు రావడంతో విజయమ్మ ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యారు. అయితే ఆ కుటుంబంలో తలెత్తింది రాజకీయ విభేదం కాదు.. వ్యక్తిగత ఆస్తి వివాదాల్లో మాత్రమే వారి మధ్య విభేదాలు రాజకీయ వైరానికి దారితీసాయని తాజా పరిస్థితులు తెలుస్తున్నాయి.సరస్వతి పవర్ ఇండస్ట్రీకి సంబంధించిన భూముల విషయంలో కోర్టు వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఆమె చెన్నై నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రైబ్యునల్ ను ఆశ్రయించారు. అయితే తన కుమారుడు జగన్మోహన్ రెడ్డి రాజకీయ మైలేజీ కోసమే ఇదంతా చేస్తున్నారని ఆరోపించడం విశేషం. చెల్లెలు షర్మిల తో ఆయనకు రాజకీయ కలహాలను పరిష్కరించుకునేందుకే.. జగన్మోహన్ రెడ్డి ఎన్సీఎల్టీ హైదరాబాద్ బెంచ్ లో పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. సరస్వతీ పవర్ లిమిటెడ్ లో వాటాల బదలాయింపు, రిజిస్టర్ లో వాటాదారుల పేర్ల మార్పుపై ఎన్సీఎల్టీ హైదరాబాదులో ఇదివరకే జగన్ పిటిషన్ దాఖలు చేయడం చేశారు. అయితే తాజాగా విజయమ్మ మాత్రం.. ఆ ఇద్దరూ తన పిల్లలు కావడంతో వారి రాజకీయ గొడవల్లో చిక్కుకున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ వివాదానికి కార్పొరేట్ రంగు పులిమి జగన్ తన రాజకీయ మైలేజీకి వాడుకోవడం విచారకరమని వాపోయారు. గిఫ్ట్ డీడ్ లు కుటుంబ సభ్యుల మధ్య జరిగిన ఒప్పందం అని.. చట్ట ప్రకారం దానికి ప్రాధాన్యమవుతుందన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం ప్రైవేటు, వ్యక్తిగత వివాదాలకు కార్పొరేట్ రంగు అద్ది తమ ప్రతిష్టను దెబ్బతీసే అంశమని విజయమ్మ పేర్కొన్నారు.ప్రస్తుతం విజయమ్మ విచిత్ర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఒకవైపు కుమార్తెకు పూర్తిస్థాయిలో అండగా నిలుస్తున్నారు. అలాగని కుమారుడు జగన్మోహన్ రెడ్డిని విడిచి పెట్టుకోవడానికి ఇష్టపడడం లేదు. అయితే ఆమె పరిస్థితిని చూసి చాలామంది ఆశ్చర్యపోతున్నారు. చెన్నై కోర్టులో తాజాగా ఆమె చేసిన ఆరోపణలు చూస్తుంటే జగన్మోహన్ రెడ్డిని పూర్తిగా తప్పు పట్టినట్టు కనిపిస్తున్నారు. కానీ అదే జగన్మోహన్ రెడ్డితో కుటుంబ వేదికలు పంచుకుంటున్నారు. దగ్గరకు తీసుకుని ఆత్మీయతను పంచుతున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం షర్మిల తో కలిసి నడుస్తున్నారు. ఆమెకు సింహభాగం ప్రయోజనాలు కల్పించాలని కోరుతున్నారు. ఒక్కటి మాత్రం నిజం.. పిల్లల మూలంగా విజయమ్మ పూర్తిగా డిఫెన్స్ లో పడ్డారు. ఏం చెయ్యాలో పాలు పోలేని స్థితిలో ఉన్నారు.





# స్పోర్ట్స్ న్యూస్

## టీమిండియా టైటిల్ స్పాన్సర్‌గా అపోలో టైర్స్.. బీసీసీఐతో ఒప్పందం..!




। భారత జట్టుకు కొత్త టైటిల్ స్పాన్సర్ దొరికింది. టైటిల్ స్పాన్సర్? హక్కులను అపోలో టైర్స్ కంపెనీ దక్కించుకున్నది. ఈ మేరకు బీసీసీఐతో అపోలో టైర్స్ కంపెనీ ఒప్పందం చేసుకుంది. ఒప్పందంలో భాగంగా అపోలో టైర్స్ బీసీసీఐకి ఒక్కో మ్యాచ్‌కు రూ.4.5కోట్లు చెల్లించనున్నట్లు బీసీసీఐకి చెందిన సీనియర్ అధికారి వెల్లడించారు. అయితే, దీనిపై బీసీసీఐ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. ఓ సీనియర్ అధికారి మాట్లాడుతూ అపోలో టైర్స్‌తో ఒప్పందం కుదిరిందని.. త్వరలోనే అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. అపోలో టైర్స్ 2027 వరకు బీసీసీఐతో ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ కొత్త ఒప్పందం ప్రకారం.. అపోలో టైర్స్ బీసీసీఐకి ఒక్కో మ్యాచ్‌కు రూ. 4.5 కోట్లు చెల్లిస్తుందని పలు మీడియా నివేదికలు తెలిపాయి. గతంలో స్పాన్సర్‌గా వ్యవహరించిన డ్రీమ్ లెవెన్ ఒక్కో మ్యాచ్‌కు రూ.4కోట్లు చెల్లించిన విషయం తెలిసిందే. అపోలో టైర్స్ కాకుండా కాన్వా, జేకే టైర్స్ సైతం బిడ్స్ వేసినట్లు నివేదిక తెలిపింది. దాంతో పాటు బిర్లా ఆప్టస్ పెయింట్స్ ఆసక్తి చూపించినా బిడ్డింగ్‌లో ప్రక్రియలో పాల్గొనేందుకు మాత్రం ఇష్టపడలేదు.స్పాన్సర్‌గా డ్రీమ్ 11 వైదొలిగిన తర్వాత బీసీసీఐ భారత జట్టు స్పాన్సర్ హక్కుల కోసం దరఖాస్తులను ఆహ్వానించిందిన విషయం తెలిసిందే. బిడ్డింగ్ ప్రక్రియ మంగళవారం జరిగింది. గేమింగ్, బెట్టింగ్, క్రిప్టో, పొగాకు బ్రాండ్లను బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనేందుకు అనుమతించబోమని బీసీసీఐ స్పష్టం చేసింది. రాబోయే రోజుల్లో భారత జట్టు జెర్సీపై అపోలో టైర్స్ పేరు కనిపించనున్నది. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం యూఏఈ వేదికగా జరుగుతున్న ఆసియా కప్‌లో భారత జట్టు జెర్సీపై స్పాన్సర్ లేకుండానే ఆడుతున్న విషయం తెలిసిందే. అలాగే, ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లోనూ భారత జట్టు జెర్సీ లేకుండానే ఆడుతున్నది. కొత్త స్పాన్సర్ దొరికిన నేపథ్యంలో రాబోయే మ్యాచ్‌లలో మహిళల జట్టు జెర్సీపై అపోలో టైర్స్ పేరు కనిపిస్తుందా? లేదా ? చూడాల్సిందే. రాబోయే ప్రపంచకప్ నుంచి జెర్సీ పేరు ఉంటుందా? అన్నది ఇంకా స్పష్టత లేదు. మహిళల వన్డే ప్రపంచకప్ సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభం కానున్నది. భారత్-శ్రీలంక సంయుక్తంగా ఈ టోర్నీని నిర్వహిస్తున్నాయి.

## రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించం.. పీసీబీకి ఐసీసీ షాక్..!!



పాకిస్తాన్‌కు ఐసీసీ షాక్ ఇచ్చింది. ఆసియా కప్ నుంచి మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలన్న పీసీబీ డిమాండ్‌ను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ మంగళవారం తిరస్కరించింది. భారత్-పాకిస్తాన్ మ్యాచ్ తర్వాత కరచాలనం వివాదం తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. టాస్ సమయంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో కరచాలనం చేయవద్దని పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘాను రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ చెప్పినట్లుగా పీసీబీ ఆరోపించింది. ఈ మేరకు పీసీబీ విజ్ఞప్తిని పరిశీలించిన ఐసీసీ.. ఆ తర్వాత తన నిర్ణయాన్ని పాక్ బోర్డుకు వెల్లడించింది. పైక్రాఫ్ట్‌ను తొలగించేది లేదని పీసీబీకి ఐసీసీ వర్తమానం పంపంది. అప్పీల్‌ను తిరస్కరిస్తున్నట్లు స్పష్టం చేసింది. బుధవారం యుూఏఈతో జరిగే పాక్ చివరి గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లోనూ పైక్రాఫ్ట్ రిఫరీగా వ్యవహరించనున్నారు.సమాచారం మేరకు.. మ్యాచ్ తర్వాత ఇద్దరు కెప్టెన్లు కరచాలనం చేయబోరని ఆసియా క్రికెట్ కౌన్సిల్‌లోని పలువురు అధికారులతో పాటు పీసీబీ డైరెక్టర్‌కు కూడా తెలుసని పలు నివేదికలు తెలిపాయి. అయినప్పటికీ పీసీబీ, పీసీబీ చైర్మన్ ఈ వ్యవహారాన్ని పెద్దది చేసినట్లుగా ఆరోపణలున్నాయి. పీసీబీ భారత ఆటగాళ్లు, మ్యాచ్ రిఫరీపై ఆసియా క్రికెట్ కౌన్సిల్‌కు అధికారికంగా ఫిరా?యదు చేసింది. పైక్రాఫ్ట్ సూచనల మేరకు ఇద్దరు కెప్టెన్ల మధ్య షీట్ మార్పిడి జరుగలేదని పాక్ జట్టు మేనేజ్ నవేద్ చీమా ఆరోపించారు. ఇది సాధారణంగా జరిగే ప్రక్రియ అని.. సూర్యకుమార్ యాదవ్‌తో కరచాలనం చేయవద్దని పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అఘాకు పైక్రాఫ్ట్ సూచించాడని చీమా పేర్కొన్నారు. ప్రత్యర్థి జట్టుతో కరచాలనం చేయడానికి నిరాకరించి భారత ప్లేయర్లు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని పీసీబీ ఆరోపించింది.అయితే పైక్రాఫ్ట్‌ను తొలగించకపోతే యుూఏఈతో జరిగే మ్యాచ్‌ను బహిష్కరిస్తామని పీసీబీ హెచ్చరించింది. ఈ క్రమంలో రేపు యుూఏఈతో మ్యాచ్ జరుగనున్నది. అయితే, పీసీబీ బెదిరింపులకు ఐసీసీ లొంగలేదు. ఇందులో పైక్రాఫ్ట్ పాత్ర ఏం లేదని ఐసీసీ భావించింది. ఈ విషయంలో ఏసీసీ కూడా సమాచారం ముందే తెలిసినట్లుగా తేలడంతో ఐసీసీ ఈ ప్రతిపాదనను తిరస్కరించింది. ఇక రేపు యుూఏఈతో పాక్ మ్యాచ్ ఆడుతుందా? లేదా అన్నది వేచి చూడాల్సిందే.

## హాంకాంగ్‌పై శ్రీలంక విజయం..ఈ 4 జట్లకు డూ ఆర్ డై పరిస్థితి

ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో హాంకాంగ్‌పై శ్రీలంక విజయం సాధించి టోర్నీలో ఉత్కంఠను మరింత పెంచింది. ఈ నేపథ్యంలో నాలుగు జట్లు యుఏఈ, నేపాల్, ఒమాన్, మలేసియా డూ ఆర్ డై దశకు చేరాయి.ఆసియా కప్ 2025లో నిన్న జరిగిన మ్యాచులో శ్రీలంక జట్టు హాంకాంగ్‌పై నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ అంత ఈజీగా కొనసాగలేదు. 150 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడంలో శ్రీలంక జట్టు ఆటగాళు తడబడ్డారు. ఈ సందర్భంగా శ్రీలంక కెప్టెన్ చరిత్ అసలంక తమ జట్టు ప్రదర్శనపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, టోర్నమెంట్‌లో మరింత మెరుగ్గా ఆడాలని ఆటగాళ్లను కోరారు.ఈ విజయం తమకు ఉపశమనం కలిగించినప్పటికీ, జట్టు ప్రదర్శనలో లోపాలు కనివించాయని మ్యాచ్



అనంతరం శ్రీలంక కెప్టెన్ చరిత్ అసలంక అన్నారు. ముఖ్యంగా బౌలింగ్‌లో మొదటి మూడు ఓవర్లలో జట్టు చాలా బలహీనంగా కనిపించిందని, 16వ ఓవర్‌లో కీలక వికెట్లు కోల్పోవడం తప్పిదమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.చిన్న ఫార్మాట్‌లో ఇలాంటి తప్పులు జరగవచ్చు, కానీ ఇవి పదేపదే జరగకూడదని అసలంక హెచ్చరించారు. జట్టు తమ ప్రదర్శనను సమీక్షించుకోవాలని, మరింత మెరుగైన ప్రదర్శన కనబరచాలని ఆయన ఆటగాళ్లకు సూచించారు. మరోవైపు హాంగ్‌కాంగ్ బ్యాటింగ్‌ను ప్రశంసిస్తూనే, శ్రీలంక బౌలర్లు మొదటి మూడు ఓవర్లలో చాలా దారుణంగా బౌలింగ్ చేశారని విమర్శించారు

## మా ఐన్‌స్టీన్ ఫస్ట్ బ్యాటింగ్ తీసుకున్నడు.. పాక్ కెప్టెన్ సల్మాన్‌పై అక్తర్ సెటైర్లు..!



యూఏఈ వేదికగా ఆసియా కప్‌లో భాగంగా భారత్-పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరిగింది. మ్యాచ్‌లో పాకిస్తాన్ చిత్తుగా ఓడిపోయింది. అయితే, ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు కెప్టెన్ సల్మాన్ అఘా తీసుకున్న నిర్ణయాన్ని మాజీ ఫాస్ట్ బౌలర్ షోయబ్ అక్తర్ తప్పుపట్టాడు. భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో పాక్ కెప్టెన్ సల్మాన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న విషయం తెలిసిందే. పాక్ బ్యాటింగ్ ఆర్డర్‌ను భారత స్పిన్నర్లు కుప్పకూల్చారు. నిర్ణీత 20 ఓవర్లలో పాక్ తొమ్మిది వికెట్ల నష్టానికి కేవలం 127 పరుగులు మాత్రమే చేయగలిగింది. సాహిబ్ జాదా ఫర్హాన్ 40 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన భారత జట్టు 15.5 ఓవర్లలోనే మూడు వికెట్లు నష్టపోయి లక్ష్యాన్ని ఛేదించింది.

## నెంబర్ వన్ వన్డే బ్యాటర్‌గా స్మృతి మంధాన



న్యూఢిల్లీ: ఐసీసీ మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో మళ్లీ స్మృతి మంధాన(టాప్ ప్లేస్ కొట్టేసింది. ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో ఫస్ట్ మ్యాచ్‌లో స్మృతి మంధాన హాఫ్ సెంచరీ స్కోరు చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఐసీసీ రిలీజ్ చేసిన ర్యాంకుల జాబితాలో మంధాన ఫస్ట్ ప్లేస్ ఆక్రమించింది. స్టయిలిస్ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ స్మృతి.. ఆ మ్యాచ్‌లో 63 బంతుల్లో 58 రన్స్ స్కోరు చేసింది. దాంట్లో ఆరు బౌండరీలు, రెండు సిక్సర్లు ఉన్నాయి. ఆ ఇన్నింగ్స్‌తో ఇంగ్లండ్ కెప్టెన్ నాట్ స్కీవర్ బ్రంట్‌ను స్మృతి దాటేసింది. దీంతో మళ్లీ 2019 జనవరి తర్వాత బ్యాటర్ల జాబితాలో ఫస్ట్ ర్యాంక్ సాధించింది. ఈ ఏడాది జూలైలో కూడా స్మృతి తొలి ర్యాంక్‌లో ఉంది.ర్యాంకులను మెరుగుపరుచుకున్న భారతీయ మహిళా క్రికెటర్లలో రిచా ఘోష్, ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్ ఉన్నారు. 39వ స్థానం నుంచి 36 వ స్థానానికి రిచా ఘోష్, 42వ స్థానంలో ప్రతికా రావల్ ఉన్నది. హర్లీన్ డియోల్ 43వ స్థానంలో ఉన్నది. బౌలర్ల జాబితాలో స్నేహ రాణా.. 16వ స్థానానికి చేరుకున్నది.స్మృతి మంధాన ఇప్పటి వరకు 106 వన్డేలు ఆడింది. వాటిల్లో ఆమె 46.46 సగటుతో 4646 రన్స్ చేసింది. వీటిల్లో 11 సెంచరీలు, 32 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. వన్డేల్లో మంధాన అత్యుత్తమ స్కోరు 136 రన్స్.

## తప్పేమీ చేయలేదు.. షేక్ హ్యాండ్ కాంట్రవర్సీపై తొలిసారిగా స్పందించిన బీసీసీఐ




ప్రత్యర్థి టీమ్‌తో కరచాలనం చేయాలన్నది కేవలం సుహృద్భావ చర్య మాత్రమేనని బీసీసీఐ సీనియర్ అధికారి ఒకరు పేర్కొన్నారు. షేక్ ఇవ్వాలన్న నిబంధన ఎక్కడా లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో పీసీసీ అభ్యంతరాలు లేవనెత్తుతున్న నేపథ్యంలో బీసీసీఐ తొలిసారిగా ఈ మేరకు స్పందించింది.ఆసియా కప్ మ్యాచ్‌లో భారత క్రీడాకారులు పాక్ క్రికెటర్లతో కరచాలనం చేయకపోవడం వివాదంగా మారిన నేపథ్యంలో బీసీసీఐ అధికారి ఒకరు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యర్థి జట్టు సభ్యులతో కరచాలనం చేయాలన్న తప్పనిసరి నిబంధన ఏదీ లేదని స్పష్టం చేశారు. అది కేవలం ఆనవాయితీగా వస్తున్న సుహృద్భావ చర్య మాత్రమేనని అన్నారు 'మీరు రూల్ బుక్ కనుక చూస్తే.. ప్రత్యర్థి జట్టుతో కరచాలనంపై ఎలాంటి నిబంధన ఉండదు. అది కేవలం జట్ల మధ్య సుహృద్భావ చర్య మాత్రమే. ఆనవాయితీగా భావించొచ్చు. కరచాలనం చేయాలన్నది ప్రపంచవ్యాప్తంగా అన్ని క్రీడల్లో అనుసరించే చట్టం ఏమీ కాదు. మరి ఇలా ప్రత్యేక చట్టం ఏదీ లేనప్పుడు భారత క్రికెటర్లు పాక్ క్రీడాకారులతో కరచాలనం చేయాల్సిన అవసరం ఏమీ లేదు. పాక్‌తో ఉద్రిక్తతల నడుమ షేక్ హ్యాండ్ చేయాల్సిన అవసరం లేదు' అని సదరు అధికారి పేర్కొన్నారు అయితే, పాక్ మాత్రం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంది. కరచాలనం వదన్న భారత క్రీడాకారుల అభిమతాన్ని పాక్ జట్టుకు తెలియజేసి మ్యాచ్ రెఫరీ యాండీ పైక్రాఫ్ట్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించాలని పేర్కొంది. ఆయనపై అధికారికంగా ఫిర్యాదు చేసింది. యాండీని తొలగించాలని ఐసీసీని కోరింది. ఆయన తీరు ఐసీసీ నిబంధనలకు, క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేసింది. తమ డిమాండ్స్ నెరవేరకపోతే టోర్నీ నుంచి తప్పుకుంటామని కూడా హెచ్చరించింది ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో టీమిండియా సభ్యులు పాక్ క్రీడాకారులకు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. టాస్ సమయంలో ఇరు జట్ల కెప్టెన్లు ముభావంగా ఉన్నారు. మ్యాచ్ గెలిచిన తరువాత కూడా భారత ప్లేయర్లు పాక్ క్రికెటర్లతో చేయి కలపలేదు. మౌనంగా మైదానాన్ని వీడాక తమలో తామే సెలబ్రేట్ చేసుకున్నారు.

# వారానికి ఎంత బీరు తాగితే ఆరోగ్యానికి సురక్షితం?



బీరు, ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందిన పానీయం. కేవలం రుచి కోసం మాత్రమే కాకుండా, సరదాగాను, విశ్రాంతి కోసం కూడా చాలా మంది బీరును ఇష్టపడతారు. దీనిని తాగడం సరదాగా అనిపించినప్పటికీ, దీన్ని మితంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. మితమైంది అంటే ఎంత అనే విషయం వ్యక్తిగత ఆరోగ్యం, జీవనశైలి, వ్యతిరేక పరిమాణాలను బట్టి మారుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇతర ఆరోగ్య నిపుణుల ప్రకారం, మితమైన మద్యం సేవించడం ప్రతి రోజుకి లేదా వారానికి నిర్దిష్ట పరిమితిలో మాత్రమే చేయాలి. వారానికి ఎంత బీరు తాగొచ్చు? ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలు: ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం, మహిళలు సుమారు 5శాతం ఆల్కహాల్?తో రోజుకు 330 మిల్లీలీటర్ల బీర్ తాగాలని చెబుతోంది. అదే పురుషులు అయితే, 660 మిల్లీ లీటర్ల వరకు తాగొచ్చని అంటుంది. మహిళలు వారానికి 7-14 యూనిట్ల ఆల్కహాల్ కంటే తక్కువగా తాగడం సురక్షితంగా పరిగణించబడుతుంది. ఒక యూనిట్ అంటే సుమారుగా ఒక గ్లాస్ వైన్ లేదా ఒక బీర్ క్యాన్. పురుషులైతే వారానికి 14-21 యూనిట్ల ఆల్కహాల్ కంటే తక్కువగా తాగడం సురక్షితంగా పరిగణించబడుతుంది. "ఊపిరితిత్తులు తేడా రాకుండా ఉండాలంటే ఇలా చేయండి" బీర్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు: గుండె ఆరోగ్యం: తక్కువ మోతాదులో బీర్ తాగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు వివరించారు. బీర్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. శరీరానికి కావాల్సిన ఫైబర్ కంటెంట్ బీర్లో 20శాతం ఉంటుంది. బీర్‌లో పొటాషియం, మెగ్నీషియం పుష్కలంగాఉండి, కిడ్నీలో రాళ్లు కరిగించడానికిసహాయపడతాయి. బీర్ తాగడం వల్ల కలిగే అనర్థాలు: బరువు పెరుగుదల: బీర్ అధికంగా తాగితే బరువు త్వరగా పెరిగిపోతారు. దీనివల్ల ఊబకాయం బారిన పడతారు. రాత్రి సమయాల్లో నిద్ర పట్టదు. ఉదయానికి హ్యాంగోవర్ గా ఉంటుంది. రోజూ బీరు తాగటం వల్ల దీర్ఘకాలంలో నిద్రలేమి సమస్యతోపాటు కిడ్నీ, లివర్ డ్యామేజ్ అవుతుంది. బ్లడ్ ప్రెజర్ పెరుగుతుంది. రోజూ బీరు తాగడం వల్ల కిడ్నీలపై ఎఫెక్ట్ పడుతుంది. ఈ కారణంగా కిడ్నీ స్టోన్ లేదా కిడ్నీ ఫెయిల్యూర్ అయ్యే ప్రమాదం ఉంటుంది.

# రాత్రిపూట ఇలాంటి ఫుడ్ తిన్నారో ముప్పతిప్పలు పడాల్సిందే!

రాత్రి భోజనం రోజంతా చేసిన శ్రమకు విశ్రాంతిని ఇచ్చే సమయం. అయితే రాత్రిపూట తినే ఆహారం మన ఆరోగ్యం మీద పెద్ద ప్రభావం చూపుతుంది. ఈ సమయంలో తీసుకునే ఆహారం జీర్ణక్రియను ప్రభావితం చేయటంతో పాటు నిద్రపై కూడా ప్రభావం చూపుతుంది. సరైన ఆహారాన్ని ఎంచుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చు. రాత్రిపూట ఏం తినాలి, ఏం తినకూడదు అనేది తెలుసుకోవడం చాలా ముఖ్యం 1. హై కేలరీ, ఫ్యాట్ ఫుడ్ పిజ్జా, బర్గర్, చీప్స్ వంటి హై కేలరీ, అధిక కొవ్వు ఉన్న ఆహారాలు రాత్రి తినడం వల్ల జీర్ణక్రియ గందరగోళానికి గురవుతుంది. ఇవి అకాలంగా బరువు పెరగడానికి మరియు హార్ట్ ప్రాబ్లమ్స్‌కు దారితీస్తాయి. వేయించిన ఆహారాలు, ఫాస్ట్ ఫుడ్, క్రీములు వంటి కొవ్వు పదార్థాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీని వల్ల నిద్రకు భంగం కలుగుతుంది. "ప్రతిరోజూ భోజనం తర్వాత మజ్జిగ తాగుతున్నారా? గుండె ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుంది?'' 2. మసాలా ఆహారాలు మిర్చి, మసాలా ఎక్కువగా ఉండే ఆహారాలు రాత్రిపూట తీసుకుంటే, ఆమ్లపిత్తం , అజీర్తి సమస్యలు వస్తాయి. వీటి వల్ల నిద్ర లేమి కలిగే అవకాశమూ



ఉంది. గ్యాస్, గుండెల్లో మంట వంటి సమస్యలకు కారణమవుతాయి. 3. తీపి పదార్థాలు తీపి పదార్థాలు, స్వీట్ డెసర్ట్స్ వంటి వాటిలో అధికంగా ఉండే చక్కెర రక్తంలో గ్లూకోజ్ స్థాయిని పెంచుతుంది. ఇది నిద్రను అంతరాయం కలిగిస్తుంది. దీర్ఘకాలికంగా చూస్తే ఇది షుగర్ లెవల్స్‌ను కూడా ప్రభావితం చేస్తుంది. దీని వల్ల నిద్రకు అంతరాయం ఏర్పడుతుంది. 4. కాఫీ, టీ, కాఫీ, టీ వంటి కెఫిన్ ఉన్న పానీయాలు నిద్రను ప్రేరేపించే హార్మోన్ మెలటోనిన్ ఉత్పత్తిని తగ్గిస్తాయి. ఇవి నాడీ వ్యవస్థను ఉత్తేజితం చేస్తాయి, దీని వల్ల ప్రశాంతమైన నిద్రకు అంతరాయం కలుగుతుంది. "తల స్నానానికి ముందు జుట్టుకు నూనె రాస్తున్నారా? ఇది మంచిదేనా?"ఃఎ నవంబర్ 30న నాలుగో విడత రైతు రుణ మాఫీ..! ।5. కొల్డ్ డ్రింక్స్ సోడా లేదా పాప్స్ వంటి పానీయాల్లో అధిక షుగర్ , కార్బొనేషన్ ఉంటుంది. ఇవి రాత్రిపూట జీర్ణక్రియను నెమ్మదించడంతో పాటు గ్యాస్ ట్రబుల్స్‌ను కలిగిస్తాయి. ఆల్కహాల్ నిద్ర చక్రాన్ని భంగపరుస్తుంది. దీని వల్ల నిద్రలేమి, నిద్రలో ఆందోళన వంటి సమస్యలు వస్తాయి. 6. పుల్లన పళ్ళు నిమ్మకాయ, టమోటా , నారింజ, మామిడిపండు వంటి పుల్లని పండ్లు ఆమ్లపిత్తం, గ్యాస్ట్రిక్ ఇబ్బందులకు కారణం అవుతాయి. ఇవి రాత్రి జీర్ణక్రియ ప్రక్రియను అసమతుల్యం చేస్తాయి. ఇవి అజీర్తిని కలిగిస్తాయి. 7. అధిక ఫైబర్ ఆహారం రాత్రిపూట అధిక ఫైబర్ ఉన్న ఆహారం తీసుకుంటే, అది జీర్ణక్రియపై భారం పెడుతుంది. ఇది నిద్రలో విఘాతం కలిగించే అవకాశం ఉంది. "శరీరంలో యూరిక్ యాసిడ్ పెంచే కూరగాయలు.. ఎక్కువ తిన్నారో..?" రాత్రి భోజనంలో ఏం తినాలి? రాత్రిపూట తేలికపాటి ఆహారం తినడం మంచిది. సూప్స్, పాలకూర, పెరుగు వంటి ఆహారాలు ఆరోగ్యానికి అనుకూలంగా ఉంటాయి. బాదం, ఆపిల్, బేరి వంటి పండ్లు తినవచ్చు . బ్రౌన్ రైస్, ఓట్స్ వంటి ధాన్యాలు తినవచ్చు. వెచ్చని పాలు తాగడం నిద్రకు మంచిది. భోజనాన్ని నిద్రపోయే ముందు కనీసం 2 గంటల ముందు పూర్తిచేయండి. తేలికపాటి వ్యాయామం లేదా నడక జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. సరైన ఆహారపు అలవాట్లతో రాత్రిపూట ఆరోగ్యకరమైన జీవనశైలిని అభివృద్ధి చేసుకోవచ్చు.

# పీరియడ్స్ సమయంలో శుభకార్యాలకు ఎందుకు వెళ్లరో తెలుసా..?

పీరియడ్స్ అంటే మహిళలకు ప్రతి నెలా వచ్చే రక్తస్రావం. ఇది సహజమైన శారీరక ప్రక్రియ. ఇది ప్రతి నెలా సుమారు 28 రోజులకు ఒకసారి జరుగుతుంది.అయితే పీరియడ్స్ సమయంలో చాలామంది శుభకార్యాలకు దూరంగా ఉంటారు.పీరియడ్స్ సమయంలో శుభకార్యాలకు వెళ్లకూడదనే నమ్మకం చాలా కాలంగా ఉన్న సాంప్రదాయ విశ్వాసం. దీనికి పలు కారణాలు చెప్పబడుతున్నాయి. అయితే వీటిలో ఎక్కువ భాగం సాంస్కృతిక, సామాజిక



నమ్మకాలపై ఆధారపడి ఉంటాయి. శాస్త్రీయంగా ఏదైనా నిర్ధారణ లేదు. సాంప్రదాయ నమ్మకాల ప్రకారం: పీరియడ్స్‌ను అశుభంగా భావించే సంస్కృతులు ఉన్నాయి. ఈ సమయంలో మహిళలు శుభకార్యాలకు వెళితే అది అశుభ ఫలితాలను తెన్తుందని నమ్ముతారు.పీరియడ్స్ సమయంలో మహిళలు అశుద్ధులుగా భావించబడతారు. కాబట్టి పవిత్రమైన కార్యక్రమాలకు దూరంగా ఉండాలని చెబుతారు.గతంలో సానిటరీ ప్యాడ్లు వంటి సౌకర్యాలు లేకపోవడంతో పీరియడ్స్ సమయంలో మహిళలు శారీరకంగా అస్వస్థంగా ఉండేవారు. అందుకే శుభకార్యాలకు వెళ్లకుండా ఉండాలని సూచించేవారు. " సాల్మన్ చేప తింటే అందంతో పాటు ఆరోగ్యం.. ఆడవాళ్లు తరచూ తింటే?" ఆధునిక దృక్పథం: పీరియడ్స్ ఒక సహజ ప్రక్రియ. ఇది అశుభం కాదు. శాస్త్రీయంగా ఈ నమ్మకానికి ఎలాంటి ఆధారం లేదు.ఆధునిక సమాజంలో మహిళలు సమాన హక్కులను పొందుతున్నారు. పీరియడ్స్‌ను అశుభంగా భావించడం కాలం చెల్లిన భావన.పీరియడ్స్ సమయంలో మహిళలు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. అవసరమైతే విశ్రాంతి తీసుకోవాలి. కానీ శుభకార్యాలకు వెళ్లడం వల్ల ఆరోగ్యంపై ప్రభావం పడదని నిపుణులు చెబుతున్నారు. నవంబర్ 30న నాలుగో విడత రైతు రుణ మాఫీ..! । ముగింపు: పీరియడ్స్ సమయంలో శుభకార్యాలకు వెళ్లకూడదనే నమ్మకం సాంస్కృతికంగా వారసత్వంగా వస్తున్నది. అయితే ఆధునిక సమాజంలో ఈ నమ్మకానికి స్థానం లేదు. మహిళలు తమ శరీర శాస్త్రాన్ని అర్థం చేసుకోవాలి. తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. సమాజం కూడా మహిళలను సమానంగా చూడాలి.

# టీ తాగేటప్పుడు ఈ ఆహారాలు ఎట్టి పరిస్థితుల్లో తినొద్దు.. తిన్నారో?



టీ భారతీయుల జీవితంలో ఒక ముఖ్యమైన పానీయం. ఉదయం లేవగానే ఒక కప్పు టీ తాగడం చాలామందికి అలవాటు. అయితే, చాలామంది టీతో పాటు అనేక రకాల ఆహార పదార్థాలను తీసుకుంటారు. కానీ ఈ అలవాటు ఆరోగ్యానికి హానికరం కావచ్చు. టీతో కలిపి తీసుకునే కొన్ని ఆహారాలు జీర్ణ సమస్యలు, ఎసిడిటీ వంటి సమస్యలకు దారితీయవచ్చు. కానీ, టీతో పాటు ఏ ఆహారాలు తీసుకోవాలి, ఏవి తీసుకోకూడదు అనేది చాలా మందికి తెలియదు. టీతో కలిపి కొన్ని ఆహారాలు తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. టీతో కలిపి తినకూడని ఆహారాలు: 1. ఇనుము-సమృద్ధి ఆహారాలు తాజా ఆకుకూరలు, మటన్, ఐరన్ అధికంగా ఉన్న ఆహారాలు టీ తాగేటప్పుడు తీసుకోవడం ఆరోగ్యానికి తగదు. టీలో ఉన్న టానిన్స్ ఇనుము శోషణను తగ్గిస్తాయి, ఇది శరీరంలో రక్తహీనతకు కారణమవుతుంది. "టీ లబ కాఫీ : ఆరోగ్యానికి ఏది మంచిదో తెలుసా?" 2. పాలు, పెరుగు పాలు కలిపిన టీ తీసుకోవడం సాధారణమైన విషయం. అయితే, కొన్ని సందర్భాల్లో టీతో పాటు పాల ఉత్పత్తులను ఎక్కువగా తీసుకుంటే జీర్ణవ్యవస్థకు ఇబ్బంది కలగవచ్చు. క్రీములు లేదా ఎక్కువ పాలు కలిపిన టీతో దూరంగా ఉండడం మంచిది. పాలు టీలోని పదార్థాలతో కలిసి పోషకాల శోషణను తగ్గిస్తాయి. 3. సిట్రస్ ఆహారాలు నిమ్మరసం, కమలా వంటి ఆమ్లజన్య పండ్లు టీ తాగేటప్పుడు తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థలో అసౌకర్యాలు కలిగే అవకాశం ఉంది. టానిన్స్, ఆమ్ల పదార్థాలు కలిసి ఆకలిని తగ్గించి గ్యాస్ సమస్యలు తెస్తాయి 4. తీపి పదార్థాలు టీ తాగేటప్పుడు అధిక తీపి పదార్థాలు (కేక్స్, చాక్లెట్లు) తీసుకోవడం రక్తంలో చక్కెర స్థాయిలను అధికం చేసి, అది కొవ్వు పెరగడానికి దారితీస్తుంది. దీని వల్ల అవయవాలు ప్రభావితమవుతాయి. "పేపర్ కప్‌లో టీ, కాఫీ తాగితున్నారా?.. ఒక్క సారి ఈ విషయాలు తెలుసుకోండి." నవంబర్ 30న నాలుగో విడత రైతు రుణ మాఫీ..! 5. ఆమ్లజన్య కూరగాయలు టమోటాలు , ఎండుమిరపకాయల వంటి ఆమ్లజన్య కూరగాయలను టీ తాగేటప్పుడు తినడం వల్ల కడుపులో మంటలు, అసౌకర్యాలు వస్తాయి. ఉల్లిపాయల్లో సల్ఫర్ అధికంగా ఉంటుంది. ఇది టీలోని పదార్థాలతో కలిసి జీర్ణ సమస్యలను కలిగిస్తుంది గుడ్డులోని ప్రోటీన్ టీలోని పదార్థాలతో కలిసి జీర్ణం కావడానికి కూడా కష్టపడుతుంది. 6. గ్రీన్ టీతో చిక్కులు గ్రీన్ టీ తాగేటప్పుడు అధిక కార్బోహైడ్రేట్లు లేదా ఘన ఆహారాలు తినడం వల్ల టీ యొక్క శోషణకు ఆటంకం కలుగుతుంది. ఫ్రూట్ సలాడ్‌లో ఉండే ఫ్రక్టోజ్ టీతో కలిపి జీర్ణ సమస్యలు, ఎసిడిటీ వచ్చే అవకాశం ఉంది. మొలకెత్తిన గింజల్లో ఉండే ఎంజైమ్‌లు టీలోని పదార్థాలతో కలిసి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. 7. తీవ్ర సుగంధ ద్రవ్యాలు కలిగిన ఆహారాలు మసాలా ఆహారాలు టీలోని పదార్థాలతో కలిసి జీర్ణ వ్యవస్థపై ఒత్తిడిని పెంచుతాయి. జీడిపప్పు, గుడ్లు, మసాలా పదార్థాలు ఎక్కువగా కలిగిన ఆహారాలను టీ తాగేటప్పుడు దూరంగా ఉంచడం మంచిది. ఇవి టీని అసహనీయంగా మారుస్తాయి. "ఉదయాన్నే ఈ శంఖు పుష్పాల టీ తాగితే చాలు అందంతో పాటు ఆరోగ్యం రెట్టింపు!" టీని ఎప్పుడు తాగాలో, ఏం తినాలో వ్యక్తి నుండి వ్యక్తికి మారుతూ ఉంటుంది. మీ ఆరోగ్య పరిస్థితులను బట్టి మీరు ఏం తినాలి అనేది నిర్ణయించాలి. ఏదైనా సందేహం ఉంటే మీ వైద్యుడిని సంప్రదించండి.

# చలికాలంలో పైనాపిల్ తింటున్నారా? అయితే ఆగండి!

పైనాపిల్ ఆరోగ్యానికి ఎంతో మంచి చేస్తుంది. పైనాపిల్ లో ఉండే పోషకాలు మన శరీరానికి కావలసిన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయి. ఇది ఉష్ణ మండల ప్రాంతాలకు చెందిన ఒక రుచికరమైన పండు .తియ్యటి రుచి, వాసన తో ఉండే ఈ పైనాపిల్ లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అయితే పైనాపిల్ చలికాలంలో తినక పోవడమే మంచిది అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీళ్ళు పైనాపిల్ తినొద్దు చలికాలంలో పైనాపిల్ ఎక్కువగా తినొద్దని, ఇది తినడం వల్ల నోరు కొట్టుకుపోయే ప్రమాదం వస్తుందని చెబుతున్నారు. గర్భిణీలు కూడా ప్రెగ్నెన్సీ వచ్చిన తొలి రోజుల్లో పైనాపిల్ ని తినడం మంచిది కాదని, ఇది గర్భస్రావాన్ని పెంచే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. చలికాలంలో చాలా మంది అలర్జీ సమస్యలతో బాధపడుతూ ఉంటారు. అటువంటివారు పైనాపిల్ తినడం మంచిది కాదని చెబుతున్నారు. "ఉదయాన్నే గోండు కటిరా నీటిని తాగితే మీలో ఆ శక్తికి తిరుగుండదు!!" ఈ నొప్పులతో పైనాపిల్ తినొద్దు పైనాపిల్ అలర్జీని మరింత పెంచుతుందని ఇందులో ఉండే ఎంజైమ్ లు పెదవులు మందంగా మారడం, నోరు కొట్టుకుపోవడం వంటి దుష్ప్రభావాలకు కారణం అవుతుందని చెబుతున్నారు. ఇక ఆర్థరైటిస్ తో బాధపడేవారు పైనాపిల్ ను శీతాకాలంలో పొరపాటున కూడా తినకూడదు. ఇది కీళ్లనొప్పులను, ఒళ్ళు నొప్పులను తీవ్రతరం చేస్తుంది. ఈ సమస్యలు ఉన్నవారు పైనాపిల్ జోలికి పోకండి సైనస్ సమస్యలు శీతాకాలంలోనే ఎక్కువ వేధిస్తాయి. ముక్కు మూసుకుపోవడం, గొంతు నొప్పి రావడం, కఫం సమస్యలు చోటు చేసుకోవడం, పొడి దగ్గు రావడం వంటి ఇబ్బందులు శీతాకాలంలోనే వస్తాయి.ఈ సమస్యలతో బాధపడేవారు పైనాపిల్ అస్సలు తినకూడదు.తింటే సమస్య మరింత జటిలం అవుతుంది. పైనాపిల్ లో ఎక్కువ మొత్తంలో సుక్రోజ్ షుగర్ ఉంటుంది. ఇది త్వరగా జీర్ణం కాదు.నవంబర్ 30న నాలుగో విడత రైతు రుణ మాఫీ..! । షుగర్ ఉన్నవారు, యాంటీ బయాటిక్స్ వాడేవారు పైనాపిల్ తినొద్దు మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ చక్కెరను త్వరగా జీర్ణం చేసుకోలేరు. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా పైనాపిల్ ను తినకుండా ఉంటే మంచిది. యాంటీబయాటిక్స్ తీసుకునేవారు పైనాపిల్ తినకూడదు. ఎందుకంటే పైనాపిల్ లో బ్రోమెలైన్ ఎంజైమ్ యాంటీబయోటిక్స్ ప్రభావాన్ని బాగా తగ్గిస్తుంది. దీంతో ఆరోగ్యం దిగజారిపోతుంది. కనుక చలికాలంలో పైనాపిల్ ని ఎక్కువగా తినకుండా ఉంటేనే మంచిది. పైన పేర్కొన్న అనారోగ్య సమస్యలతో బాధపడేవారు చలికాలంలో పైనాపిల్ జోలికి పోకండి.






# అఖిల్ మళ్లీ అదే మిస్టేక్..!



ఒక సినిమా సెట్స్ మీద ఎక్కువ రోజులు ఉన్నా.. సెట్స్ మీద ఉన్నప్పుడే సినిమా గురించి నెగిటివిటీ స్ప్రెడ్ అయినా.. ఇంకా సినిమా షూటింగ్ పూర్తైన తర్వాత మళ్లీ రీ షూట్స్ చేస్తున్నా సాధారణంగా అలాంటి సినిమాపై ఆడియన్స్ ఇంట్రెస్ట్ పోతుంది. ఎంత మంచి కాంబినేషన్ అయినా కూడా ఆ సినిమాపై ఉన్న బజ్ అంతా కూడా ఈ వార్తల వల్ల పోతుంది. అందుకే మేకర్స్ సినిమాల లీక్స్ విషయంలో భయపడుతుంటారు. ప్రస్తుతం అలాంటి ఒక క్రేజీ సినిమా గురించి ఇలాంటి రకరకాల వార్తలు ఫ్యాన్స్ ని టెన్షన్ లో పడేస్తున్నాయి. ఇంతకీ ఆ సినిమా ఏంటి అంటే అదే అక్కినేని చినబాబు చేస్తున్న లెనిన్ మూవీ. సితార ఎంటర్టైన్మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ కలిసి నిర్మిస్తున్న ఈ సినిమా 80 శాతం షూటింగ్ అయిపోయిందని అన్నారు. లెనిన్ ఎప్పుడు మొదలు పెట్టారో తెలియదు కానీ టీజర్ వదిలి సర్ ప్రైజ్ చేశారు. అఖిల్ లెనిన్ టీజర్ ఇంప్రెస్ చేసిందే అనుకునేలోగా సినిమా నుంచి రకరకాల వార్తలు వచ్చాయి. ఈ సినిమా షూటింగ్ జరుగుతుండగానే హీరోయిన్ గా శ్రీలీల బయటకు వెళ్లి భాగ్య శ్రీ బోర్స్ ఎంటర్ అయ్యింది. ఈ మార్పు ఎందుకు అన్నది స్పష్టమైన కారణాలు తెలియవు. శ్రీలీల అటు బాలీవుడ్ లో బిజీ అవ్వడం వల్ల ఈ సినిమా వదులుకోవాల్సి వచ్చిందని అంటున్నారు. కానీ అదే మెయిన్ రీజన్ అని మాత్రం తెలియదు. మరోపక్క ఆల్రెడీ శ్రీలీలతో తీసిన సీన్స్ అన్నీ కూడా భాగ్య శ్రీతో రీషూట్ చేస్తున్నారట. అఖిల్ కెరీర్ లో కమర్షియల్ సూపర్ హిట్.. సినిమా 80 శాతం అయ్యాక రీషూట్ అంటే బడ్జెట్ పెరిగిపోతుంది. ఈ లీక్స్ సినిమాపై ఏర్పడిన కాస్త కూస్తో ఇంపాక్ట్ ని పోగొట్టేలా చేస్తుంది. అఖిల్ లెనిన్ సినిమా అసలైతే డిసెంబర్ రిలీజ్ అనుకున్నారు. తీరా చూస్తే ఈ రీషూట్స్ వల్ల సినిమా నెక్స్ట్ ఇయర్ ఫిబ్రవరి, మార్చికి రిలీజ్ వాయిదా పడేలా ఉంది. ఆల్రెడీ అఖిల్ కెరీర్ లో ఒక్క కమర్షియల్ సూపర్ హిట్ లేదని ఫ్యాన్స్ ఫీల్ అవుతున్నారు. లెనిన్ సినిమా టీజర్ తో సర్ ప్రైజ్ చేసిన అఖిల్ ఈ మూవీతో హిట్ ట్రాక్ ఎక్కుతాడని అనుకోగా ఆ సినిమాకు సంబందించిన రీ షూట్స్ మళ్లీ కన్ ఫ్యూజన్ లో పడేస్తున్నాయి. మరి వారసుడు సినిమాల విషయంలో ఇలా ఎందుకు జరుగుతుందో నాగార్జున కాస్త సీరియస్ గా ఆలోచించాల్సిన పరిస్థితి ఉందనే చెప్పాలి. అఖిల్ లెనిన్ పూర్తైతే నెక్స్ట్ సినిమాను మాత్రం ఎర్లీగానే మొదలు పెట్టేలా ప్లానింగ్ లో ఉన్నారట. ఆల్రెడీ ఆ సినిమా స్టోరీ డిస్కషన్స్ నడుస్తున్నాయని తెలుస్తుంది.

# ట్రెండింగ్ లో మిరాయ్ రాముడు... ఈ డీటైల్స్ తెలుసా..?

సజ్జ మిరాయ్ సినిమా లాస్ట్ ఫ్రై డే రిలీజై మంచి టాక్ తో సూపర్ కలెక్షన్స్ తో దూసుకెళ్తుంది. కార్తీక్ ఘట్టమనేని డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమా ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తుంది. స్టోరీ, స్క్రీన్ ప్లే మాత్రమే కాదు సినిమాలోని విజువల్స్ గురించి కూడా ప్రత్యేకంగా మాట్లాడుకుంటున్నారు. ముఖ్యంగా మిరాయ్ చివర్లో రెండు నిమిషాల పాటు వచ్చే రాముడి సన్నివేశాలు థియేటర్ లో విజిల్స్ పడేలా చేస్తున్నాయి. సోషల్ మీడియాలో మిరాయ్ లో రాముడు.. ప్రస్తుతం సోషల్ మీడియాలో మిరాయ్ లో రాముడిగా నటించింది ఎవరు.. అతని డీటైల్స్ ఏంటని తెగ వెతికేస్తున్నారు. ఫైనల్ గా అతని పూర్తి డీటైల్స్ బయటకు వచ్చాయి. మిరాయ్ సినిమా రిలీజ్ ముందు సినిమాలో రెండు సర్ ప్రైజ్ లు ఉన్నాయని తేజ సజ్జ సస్పెన్స్ లో పెట్టాడు. అదేంటా అని సినిమా చూసే సరికి రెబల్ స్టార్ ప్రభాస్ వాయిస్ ఓవర్ ఒకటి కాగా రెండోది పార్ట్ 2 లో విలన్ గా రానాకి లీడ్ ఇచ్చారు. ఐతే మిరాయ్ లో రాముడి సీన్స్ హైలెట్ అయ్యాయి. అది ఒక స్టార్ హీరో చేసి ఉంటే మరోలా ఉండేది కానీ రాముడిగా ఎవరు చేసినా నెక్స్ట్ లెవెల్ ఉంటుంది. మిరాయ్ లో కూడా అంతే.. ఐతే మిరాయ్ లో రాముడిగా నటించింది బాలీవుడ్ యాక్టర్ గౌరవ్ బోరా. ఉత్తరాఖండ్ లో డెహ్రాడూన్ అతనిది. ఐతే మాస్ కమ్యునికేషన్స్ పూర్తైన గౌరవ్ బోరా సినిమాల మీద ఇంట్రెస్ట్ తో ఢిల్లీ వెళ్లి అక్కడ థియేటర్ గ్రూప్ లో ఐదేళ్ల పాటు ఎక్స్ పీరియన్స్ సాధించాడు. ఆ నెక్స్ట్ హిందీలో నాటకాలు, షార్ట్ ఫిలింస్, వెబ్ సీరీస్ లు చేస్తూ వచ్చాడు. స్మాల్ స్క్రీన్ పై అతను ఛాన్స్.. అలా స్మాల్ స్క్రీన్



పై అతను ఛాన్స్ తెచ్చుకున్నాడు. అలా బుల్లితెర మీద చేస్తూ మోడల్ గా చాలా కమర్షియల్ యాడ్స్ కూడా చేస్తున్నాడు గౌరవ్ బోరా. ఐక్యూబ్, బజాజ్ ఫ్రీడం, టాటా క్యాపిటల్, సపోలా ఆయిల్ లాంటి ప్రకటనల్లో గౌరవ్ బోరా నటించారు. మిరాయ్ లో అతను కనిపించినంత సేపు మ్యాజిక్ చేశాడు. అవతార పురుషుడు రాముడి పాత్రలో ఆయన మెప్పించాడు. కచ్చితంగా మిరాయ్ తర్వాత కూడా తెలుగులో అతనికి మంచి రోల్స్ దక్కే ఛాన్స్ ఉంటుంది. తేజ సజ్జ మిరాయ్ లో విలన్ గా మంచు మనోజ్ నటించాడు. ఈ సినిమాలో మనోజ్ యాక్టింగ్ కూడా అదరగొట్టేసింది. కార్తీక్ టేకింగ్ తో పాటు మ్యూజిక్ కూడా ప్లస్ అవ్వడంతో మిరాయ్ ఆడియన్స్ ని థ్రిల్ చేస్తుంది.

# మిరాయ్ మూడు రోజుల బాక్సాఫీస్.. టోటల్ ఎంతంటే?

కంటెంట్ తో వచ్చిన సినిమాలకు జనాలు బ్రహ్మరథం పడటారని మరోసారి రుజువు చేసింది మిరాయ్ సినిమా. యువ హీరో తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన ఈ సినిమా విడుదలైన మూడు రోజుల్లోనే ఊహించని స్థాయిలో వసూళ్లు రాబట్టి రికార్డులు క్రియేట్ చేస్తోంది. సూపర్ హీరో సినిమాగా తెరకెక్కిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని ఆకట్టుకుంటూ అద్భుతమైన రెస్పాన్స్‌ను అందుకుంటోంది. రిలీజ్ అయిన తొలి రోజే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న మిరాయ్.. రెండో రోజు, మూడో రోజుకి వసూళ్లు పెంచుకుని వరుస విజయాలను సాధిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో హౌస్‌ఫుల్ షోలు కొనసాగుతుండగా,




ఓవర్సీస్‌లోనూ సినిమా అదే రేంజ్‌లో రాంపేజ్ చేస్తోంది. థియేటర్లలో ఫ్యామిలీస్, యూత్, కిడ్స్ అందరూ బాగా ఆస్వాదిస్తూ మౌత్ టాక్ తోనే సినిమాపై హైప్ పెంచుతున్నారు. ముంబయి వీధుల్లో పూనమ్ ముఖ్యంగా మూడో రోజుకి వరల్డ్ వైడ్‌గా సినిమా కలెక్ట్ చేసిన మొత్తం వసూళు రూ.81.2 కోట్ల గ్రాస్ దాటేయడం ఇండస్ట్రీని ఆశ్చర్యపరుస్తోంది. నార్త్ అమెరికాలో సినిమా ఇప్పటికే 1.6 మిలియన్ డాలర్ల మైలురాయిని అందుకుంది. ఇక హిందీ బెల్ట్‌లో మాత్రం రూ.10 కోట్ల పైగా వసూళ్లు సాధించడం సంచలనంగా మారింది. ఇప్పటి వరకు హిందీ బెల్ట్‌లో ఇంత స్థాయి వసూళ్లు సాధించిన వారు టాలీవుడ్‌లో టాప్ ఫోర్ స్టార్స్ మాత్రమే. అలాంటిది తేజ సజ్జా స్థాయిలో ఉన్న హీరోకి ఇది రికార్డ్ అని చెప్పొచ్చు. సూపర్ హీరో కాన్సెప్ట్‌కి టాలీవుడ్‌లో ఇంత అద్భుతమైన రెస్పాన్స్ రావడం కొత్త రికార్డులకి నాంది పలికింది. మిరాయ్ విజయం వెనుక ఉన్న బలమైన స్క్రీన్‌ప్లే, విజువల్స్, సూపర్ హీరో ఎమోషన్‌తోపాటు తేజ సజ్జా పెరుగుతున్న ఫ్యాన్ బేస్ ప్రధాన కారణమని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. అందుకే దేశం నలుమూలలా, విదేశాల్లోనూ మిరాయ్ కి డిమాండ్ పెరుగుతూనే ఉంది. ఇక ఈ సినిమా లో విలన్‌గా మనోజ్ మంచు పోషించిన పవర్‌ఫుల్ క్యారెక్టర్ మంచి ప్లస్ పాయింట్‌గా నిలుస్తోంది. ఆయన ఎనర్జీ, తేజ సజ్జా పెర్ఫార్మెన్స్‌కి సరైన కాంపిటీషన్ ఇస్తోంది. అలాగే డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని టెక్నికల్‌గా ఇచ్చిన విజువల్ ట్రీట్, యాక్షన్ సీక్వెన్స్‌లు అన్నీ కూడా వైరల్ అవుతున్నాయి.



# ది రాజాసాబ్.. ప్రభాస్ ఇంట్రడక్షన్ సాంగ్ కోసం రంగంలోకి ప్రముఖ రాపర్!

రెబల్ స్టార్ ప్రభాస్.. ప్రస్తుతం వరుస పెట్టి సినిమాలను ప్రకటిస్తూనే.. మరొకవైపు ఇతర హీరోల చిత్రాలలో కూడా గెస్ట్ అప్పియరెన్స్ ఇస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. అంతేకాదు పలు చిత్రాలకు మాట సహాయం కూడా చేస్తూ వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ప్రభాస్ చేతిలో సుమారుగా 6 ప్రాజెక్టులు ఉన్నాయి. అందులో మొదటిది 'ది రాజా సాబ్'. ప్రముఖ డైరెక్టర్ మారుతీ దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. డిసెంబర్ 5వ తేదీన ఈ సినిమా విడుదల చేస్తున్నామని మేకర్స్ ప్రకటించగా.. ఈ సినిమా నుండి విడుదలైన ట్రైలర్ అభిమానులలో పలు అనుమానాలు రేకెత్తించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా వీఎఫ్ఎక్స్ బాగోలేదని చాలామంది కామెంట్లు చేశారు. దీంతో కొన్ని సన్నివేశాలను ఇప్పుడు రీ షూట్ కూడా చేయాల్సి వస్తోంది. అందులో భాగంగానే సినిమాని కూడా వచ్చే ఏడాది జనవరి 9కి సంక్రాంతి సందర్భంగా వాయిదా వేయడం జరిగింది. ముంబయి వీధుల్లో పూనమ్ ఇక ప్రస్తుతం రీ షూట్ లో బిజీగా ఉన్న ప్రభాస్ మూవీకి సంబంధించిన ఒక వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇందులో ప్రభాస్ ఇంట్రడక్షన్ సాంగ్ కోసం మారుతి ఒక ర్యాపర్ సింగర్ ను రంగంలోకి దింపినట్లు సమాచారం. అసలు విషయంలోకి వెళ్తే.. డైరెక్టర్ మారుతి ఈ సినిమాలో వింటేజ్ లుక్ లో ప్రభాస్ ని చూపించబోతున్నానని ఇప్పటికే తెలిపిన విషయం తెలిసిందే అంతేకాదు ఈ సినిమా నుంచి విడుదల చేసిన పోస్టర్లు, టీజర్, గ్లింప్స్ ట్రైలర్ లో కూడా పాత ప్రభాస్ ని చూసి అభిమానులు తెగ సంతోషం వ్యక్తం చేశారు. అలాంటి ఈ సినిమాలో ప్రభాస్ ను మరింత హైలెట్ చేసేలా చూపించబోయే ఒక ఇంట్రడక్షన్ పాట కోసం కూడా దిగ్గజ రాపర్ ను రంగంలోకి దింపినట్లు సమాచారం. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. ప్రముఖ రాపర్ సింగర్ హనుమాన్ కింద్ (సూరజ్ చెరుకట్) చేత ఈ పాట పాడించినట్లు సమాచారం. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడ లేదు కానీ త్వరలోనే దీనిపై అఫీషియల్ అనౌన్స్మెంట్ ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పాటను ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేయబోతున్నట్లు సమాచారం. ఈ సినిమా విషయానికి వస్తే.. వచ్చే ఏడాది జనవరి 9న బహుళ భాషల్లో విడుదల కాబోతున్న ఈ చిత్రానికి తమన్ మ్యూజిక్ డైరెక్టర్గా బాధ్యతలు చేపట్టారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధీ కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ సినిమాలో సంజయ్ దత్ ప్రభాస్ కి దాత పాత్రలో కనిపించనున్నారు. ఇక ప్రభాస్ నటిస్తున్న తొలి హారర్ కామెడీ జానర్ మూవీ కావడంతో ఇప్పుడు ఈ సినిమాపై అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఈ సినిమా తర్వాత ప్రభాస్ హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ సినిమాను విడుదల చేయబోతున్నారు. వీటి తరువాత స్పిరిట్ మూవీతో పాటు కల్కి 2 , సలార్ 2 వంటి చిత్రాలను కూడా లైన్లో పెట్టిన విషయం తెలిసిందే. ఈ చిత్రాల తర్వాత మరో యంగ్ డైరెక్టర్ కి ప్రభాస్ అవకాశం ఇచ్చినట్లు సమాచారం.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**